


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 10 అక్టోబరు 2025 | పేజీలు 8





సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# త్వరలో ఏ.ఆర్.టి. కేంద్రం ఏర్పాటు: డాక్టర్ సోమ్లానాయక్



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి సామాజిక, ఆరోగ్యకేంద్రం వద్ద, శాశ్వత ఏ. ఆర్. టి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా క్షయనివారణాధికారి డాక్టర్ సోమ్లానాయక్ అన్నారు. అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఉదయం ఆయన సందర్శించారు. రాష్ట్ర విద్యుత్తు శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో అద్దంకిలో ఏ.ఆర్.టి కేంద్రం మంజూరు అయిందని, స్థల పరిశీలన చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం అద్దంకి సీ హెచ్ సీ అధీనంలో కొనసాగుతున్న ఏ. ఆర్. టి ప్లస్ కేంద్రం ద్వారా 1868 మంది పీడితులు నమోదు అయినప్పటికీ 1300 మంది మాత్రమే మందులు తీసుకుంటున్నారన్నారు. పూర్తిస్థాయిలో ఏ.ఆర్.టి కేంద్రం ఏర్పాటు ద్వారా మరో వెయ్యి మందికి అధనంగా వైద్యసేవలు అందించే వీలుంటుందని వెల్లడించారు. కొత్తగా ఏర్పాటయ్యే ఏ ఆర్ టి కేంద్రం ద్వారా ఒక వైద్యుడు, స్టాప్ నర్సు, ఫార్మాసిస్టు, ఐసీటీసీ కౌన్సెలర్, ల్యాబ్ టేక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కేటాయించబడతారన్నారు. సీ. హెచ్‌సీలో రెండు గదులు కేంద్రానికి కేటాయించారని, మరో నాలుగు గదుల్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేయమన్నట్లు చెప్పారు. వీలైనంత త్వరలో అద్దంకిలో ఏ.ఆర్.టీ. కేంద్రాన్ని ప్రారంభిం చనున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట ప్రోగ్రాం మేనేజరు. సయ్యద్ జానీబాషా, హెల్ప్ స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిది. టీవీ. సాగర్, అసుపత్రి కార్యపర్యవేక్షకులు డాక్టర్ కె.వాహిలా చౌదరి, డాక్టర్ తేజస్విని, డాక్టర్అనితాజ్యోతి, ఐసీటీసీ కౌన్సిలర్, రమేష్ పారామెడికల్ అధికారి ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించాలి

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: కుష్టు వ్యాధి రోగులకు వ్యాధిపట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా లెప్రసీ అధికారి కృష్ణారెడ్డి తెలియజేశారు.గురువారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు సిబ్బందికి లెప్రసీ వ్యాధి పట్ల అవగాహన సదస్సు నిర్వహి ంచారు.సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ జరీనా ఫర్విన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధిని ముందుగానే గుర్తిం చాల్సిన అవసరం ఉందన్నారు.కొందరు రోగులకు వ్యాధిపై అవగాహన లేకు ండా ఉండుట వల్ల వ్యాధిని ముందుగానే గుర్తించలేకపోతున్నారన్నారు, వ్యాధి ని ముందుగా గుర్తించినట్లయితే నివారణ సులువుగా జరుగుతుందని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా కుష్టు వ్యాధి గుర్తించే విధానంపై వైద్యులకు అవగాహన కల్పించారు. సమావేశంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది ఉన్నారు.



## బోధనేతర కార్యక్రమాలు బహిష్కరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: మితిమీరిన బోధనేతన కార్యక్రమాల వలన పాఠశాలలో బోధనా సమయం హరించకపోతుందని ఫ్యాప్టో నేతలు అన్నారు. ఫ్యాప్టో నాయకత్వంలో బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తూ స్థానిక ఎంఈఓ 2 కేవీ శ్రీనివాసరావు కి మెమోరాండం సమర్పించారు. ఈ విషయమై పలు సందర్భాలలో రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వానికి తెలియపరిచిన ఎటువంటి మార్పులు లేకపోవడంతో 10వ తేదీ నుండి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఫ్యాప్టో నాయకులు తెలిపారు. కేవలం ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థులు హాజరు మరియు మూల్యాంకన కార్యక్రమాలు మాత్రమే చేస్తామని, మిగిలిన కార్యక్రమాలు బహిష్కరణ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ అధ్యక్షులు రామారావు ప్రధాన కార్యదర్శి పూర్ణ చంద్రరావు, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు మరియు ఉపాధ్యాయులు కరి రామయ్య, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, మల్లికార్జున రావు, అంకయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అట్లతద్ది వేడుకలు



కొల్లూరుమేజర్ న్యూస్ కొల్లూరు మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ సిబ్బంది తల్లులు సమావేశమై అట్లతద్ది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లూరు గౌడ్ పాలెం అంగన్వాడీ కేంద్రంలో జరిగిన వేడుకలలో భాగంగా పిల్లలకు ఉయ్యాల ఏర్పాటు చేసి,పిల్లలకు తల్లుల చేత ఆశీర్వచనాలు అందించేలా అంగన్వాడీ కార్యకర్త ఆదిలక్ష్మి ఏర్పాటు చేశారు. అట్లతద్ది వేడుకలలో అట్లు వేసి పిల్లలకు ఆహారంగా అందించారు. అంగన్వాడీ కేంద్రాల్లోనే అట్లు తయారుచేసి తల్లులకు పిల్లలకు అంగన్వాడీ సిబ్బంది అందించారు.



## కిషోర బాలికలకు రక్తహీనతపై అవగాహన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం చింతాయపాలెం హైస్కూల్ లో ఐసీడీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పుష్పేంద్ర రెడ్డి, ఐసీడీస్ సూపర్వైజర్ శేషుకుమారి,మహిళ పోలీస్ ఉమారాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్నదానం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పేద వర్గాలను ఆదుకునేందుకు రాయల్ ఇండస్ట్రీస్ అధినేత పాముల అనిల్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జరీనా ఫర్విన్ పేర్కొన్నారు.గురువారం పాముల అనిల్ తనయుడు పాముల భవిష్ రాయల్ పుట్టినరోజు పురస్కరించుకొని వేమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జరీనా పర్వీన్ మాట్లాడుతూ పాముల అనిల్ తన సంస్థ ద్వారా ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గతంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులు కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అదే రీతిలో తన కుమారుని పుట్టినరోజులు పురస్కరించుకొని ప్రతి బుధవారం రోగులకు గర్భిణీ స్త్రీలకు నిరంతరం అన్నదాన కార్యక్రమం చేసేందుకు చర్యలు తీసుకోవడం సంతోషదాయకమన్నారు . రాయల్ ఇండస్ట్రీస్ అధినేత పాముల అనిల్ మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో తనకున్నంతలో పేద వర్గాలను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు.కార్యక్రమంలో తహ సిల్దార్ సుశీల, ఎంపీడీవో పి రవికుమార్, దళిత నాయకుడు బుస్సా నాగరాజు , సామాజిక కార్యకర్త అనే

## చేనేత సంఘాలకు నిధులను విడుదల చేయాలి: బాలాజీ




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నిర్వహించనున్న క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు చెల్లించవలసిన బకాయిలను తక్షణమే చెల్లించేందుకు ఆమోదించి నిధులు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ డిమాండ్ చేశారు.గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ 127.87 కోట్ల బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరితో చేనేత సహకార సంఘాలు దీనస్థితిలో కొట్టు మిట్టాడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని జివో జారీ చేసి నాలుగు మాసాలు గడుస్తున్న ఉచిత విద్యుత్ అమలు జరగడంలేదని ఆయన చెప్పారు. సహకార సంఘాల బకాయిలను విడుదల చేసేందుకు,పాలక వర్గ ఎన్నికలు నిర్వహించేందుకు క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. లేకుంటే విజయవాడ ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బాలాజీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు, కౌతరపు పార్థసారథి,ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కోనేటి పురంలో రైతులతో శాస్త్రవేత్తలు చర్చ గోష్టి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోనేటి పురం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) వారి సౌజన్యంతో రైతు–శాస్త్రవేత్తల చర్చా గోష్టి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యాక్రమం లో రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి మాట్లాడుతూ రైతు మరియు శాస్త్రవేత్తల మధ్య అనుసంధానానికి వ్యవసాయ ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు.నాణ్యమైన వ్యవసాయ పద్ధతులను ప్రయోగ శాల స్థాయి నుంచి పంట పొలాల వద్దకు తీసుకు వచ్చే దిశగా చేసిన ప్రయత్నమే ఇలాంటి కార్యక్రమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్.మధుర వాణి మాట్లాడుతూ,వరి పంట సాగులో మెళకువలు,నూతన వరి వంగడాలు,ఎరువులు రసాయన పురుగు మందుల వాడకం గురించి వివరించారు. నల్లి ఆశించిన పైరులో ఆకులు పసుపు పచ్చ రంగులో మారుతాయని,తద్వారా కిరణజన్య సంయోగ క్రియ మందగించి పంట పెరుగుదల మీద ప్రభావం చూపిస్తుందని వివరించారు.నల్లి నివారణకు సల్ఫర్ 2 మి.లీ లేదా స్పైరోమెసిఫెన్ 22.9 శాతం.ఇసి ని 1.5మిలీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకో వాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి బి బ్రహ్మారెడ్డి, ఏఇఓ లక్ష్మీ ప్రసన్న, విఎ ఎలు యుగంధర్, రత్నరాజు, నఫీసా పాల్గొన్నారు.



## సూపర్ జిఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

అద్దంకి, మేజర్‌న్యూస్: సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ అంశంపై ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వారి ఆదేశాల మేరకు గురువారం అద్దంకిలోని శ్రీ హర్షిణి వారి విజయతేజ డిగ్రీ కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పోపూరి నరసింహారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా చార్టెర్డ్ అకౌంటెంట్ దామా సతీష్ బాబు పాల్గొన్నారు. విద్యార్థులకు జిఎస్టీ 2.0 గురించి వివరిస్తూ టాక్స్ అంటే ఏమిటి, ఎప్పటినుండి ఉన్నాయి, దాని చరిత్ర, దాని రూపాంతరాలు, వ్యాట్ తరువాత జిఎస్టీ ఎలా ఏర్పడింది, దాని ఉద్దేశం ఇప్పుడు 2.0 వల్ల అత్యవసర నిత్యావసర వస్తు సేవలపై తగ్గిన జిఎస్టీ, దానివలన పేద మధ్యతరగతి ప్రజలకు కలిగే ప్రయోజనాలు, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి ఇది ఎలా ఉపయోగపడుతుంది. అనంతరం దామా సతీష్‌ను కళాశాల తరపున సన్మానించి జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి రమేష్ బాబు, ఏ ఓ తోకల రాజేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## తోపుడు బండ్లు అందజేత

రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా స్థిరపడాలని సంకల్పంతో సంక్షేమ పథకాలు అందిస్తున్నాయని పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు రాశంశెట్టి మహేష్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ బిజెపి పట్టణ అధ్యక్షులు వాకా శివరాం ప్రసాద్అన్నారు. గురువారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సహాయంతో రేపల్లె పట్టణ జనసేనపార్టీ అధ్వర్యంలో రెండు వేర్వేరు కుటుంబాలకు చెందిన పేద మహిళలకు కూరగాయల వ్యాపారం చేసుకునేందుకు కొత్త తోపుడు బండ్లును స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ప్రతి ఒక్క కుటుంబానికి అన్నదమ్ముల్లా ఉంటూ అనగాని సోదరులు ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు గోగినేని పట్టాభి రామా రావు, దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యు లు జీవీ నాగేశ్వరరావు, అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు దేవగిరి శంకర్, న్యాయవాదులు జీవి గిరిధర్, ఎం వి సుబ్బారావు, పార్టీ నాయకులు కిషోర్ బాబు ఎం సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజరయ్యే అధికారులపై చర్యలేవి

## మండల సమావేశంలో ధ్వజమెత్తిన సభ్యులు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, ఎక్సైజ్ శాఖ, అటవీశాఖ తో పాటు వివిధ శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, ఎంపీటీసీ ఉడుముల రామనారాయణరెడ్డి పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. మండలంలో 80 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్డు విస్తరించి ఉందని, పలు చోట్ల గుంతలు పడి అధ్వానంగా మారాయని వైస్ ఎంపీపీ మెట్టు చెప్పారు. ఉపాధి పనుల మంజురాకు సభ్యుల తీర్మానం లేకుండా ఎలా ఆమోదించారని, అందుకు సమాధానం చెప్పాలని ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో బులేన్ రావు ను, ఎంపీడీవో ఈశ్వరమ్మ లను గోట్లగట్టు ఎంపీటీసీ ఉడుముల రామనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. తీర్మానాలకు సంబంధించిన కాపీలను చూపించాలని పట్టుబట్టారు. సమాధానం చెప్పనప్పుడు సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. పలుచోట్ల మద్యం బెల్ట్ షాపులు నడుస్తున్నాయని వాటిని నివారించుటలో ఎక్సైజ్ శాఖ అధికారులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు. వద్దిమడుగు నుంచి చౌటపల్లెకి వెళ్లే రహదారిలో ఇరువైపులా చిల్ల చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బంది కరంగా మారిందని ఎంపీటీసీ సభ్యుడు చక్కెర వెలుగొండయ్య అన్నారు . పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నాగం పల్లి అంగన్వాడి కేంద్రంలో ఆయా పోస్టును భర్తి చేయాలని చిన్నారి కట్ల సింగిల్ విండో అధ్యక్షులు సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. కొత్త టీచర్లు వచ్చిన వెంటనే భర్తీ చేస్తామని ఎస్ కే డాంగే షరీఫ్ సమాధానం చెప్పారు. మండలంలో పలుచోట్ల పాఠశాల తరగతి గదులు నిర్మాణం అసంపూర్తిగా ఉందని, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నార న్నారు. సమావేశంలో సభ్యులు కాని వారు హాజరు కావడం ఏమిటి అని, ఎంపీటీసీలమైన మేము ఉండాలా, వారు ఉండాలా అని ఎంపీటీసీ రామనారాయణరెడ్డి ఎంపీడీవోను ప్రశ్నించారు. చిన్నారి కట్ల చెరువు సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడటం పై కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. పంచాయతీ కార్యదర్శి సమాచారం ఇస్తేనే మండల సర్వసభ్య సమావేశానికి వచ్చానని, తనను అవమానించడం తగదని అంటూ దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బయటికి వెళ్లారు. సర్పంచులు కాని వారు కూడా కొందరు సమావేశం హాలు నుంచి బయటికి వెళ్లారు. నాడు నేడు కింద పాఠశాలకు ఎంత గ్రాంట్ వచ్చింది ఎంత మిగిలింది చెప్పాలని ఎంఈఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు, విద్యుత్ ఏఈ బ్రహ్మం, పశు వైద్యాధికారి మోహన్ కృష్ణ, హౌసింగ్ ఏఈ బాలునాయక్, పి ఆర్ ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రతాపరెడ్డి తదితరులు వారి శాఖల ప్రగతిపై నివేదిక లందించి సమీక్షించారు.

## రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఏఎంసీ చైర్మన్ ఇమామ్ సాహెబ్



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే ఓటమి ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక విశ్వనాధపురం లో పంచాయతీ కార్యదర్శి గోపి సూపర్ జీఎస్టీ 2.0–సూపర్ సేవింగ్ పై ప్రజలకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఏం సి చైర్మన్ ఇమాం సాహెబ్ పాల్గొని జీఎస్టీ తగ్గించడం వల్ల నిత్యవసర వస్తువులు, వ్యవసాయ పనిముట్లు, బట్టలు ,ఎలక్ట్రికల్ వస్తువులు, ద్విచక్ర వాహనాలు తదితర వస్తువుల ధరలు తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఆదాయం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో షేక్ మస్తాన్ ,సుబ్బయ్య, శ్రీకాంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసామాగ్రి పంపిణి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాటిమీద పాలెం విద్యార్థులకు యూనియన్ బ్యాంక్ ఉద్యోగి , పూర్వ విద్యార్థి కూడల బ్రహ్మేంద్ర త్రివేణి దంపతులు విద్యాసామాగ్రి అందజేశారు. గురువారం కూడల బ్రహ్మేంద్ర త్రివేణి దంపతుల కుమారుడు దుష్యంత్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యా సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులకు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ప్యాడ్స్, నోటు పుస్తకాలు, కలములు, జామెట్రీ బాక్సులు, విద్యా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నాయకులు ఇస్తర్ల ఏడుకొండలు, చందు, విద్యా కమిటీ చైర్మన్ బిల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, అన్నదానం, విద్యాసామాగ్రి అందజేసిన కూడల బ్రహ్మేంద్ర దంపతులను వారు అభినందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు దాతల సహకారంతో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.కె శి లార్, ఉపాధ్యాయులు ఎస్ వి సంజీవి, ఎం విజయలక్ష్మి, వాకా కవిత,గ్రామ పెద్దలు కూడలఎలమంద, మేళం వెంకటసుబ్బయ్య,కూడల అంజయ్య సంపూర్ణ దంపతులు,కీర్తి పాటి ఎరుకల, కె శ్రీను, ప్రేమ్ కుమార్, యాదగిరి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## 10,11 తేదీలలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులపై ప్రదర్శన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వం 2017లో జి.ఎస్.టి అమలు చేసిన తరవాత అత్యంత ముఖ్యమయిన పన్ను సంస్కరణాలలో ఒకటైన జి.ఎస్.టి 2.0ను 2025 సెప్టెంబర్ 22 నుండి దేశవ్యాప్తంగా అమలు చేసింది. ఈ సంస్కరణల ప్రయోజనాలు ప్రతి పౌరునికి చేరేలా అవగాహన కల్పించటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించినది. ఎలక్ట్రానిక్స్‌లో " సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10,11 తేదీలలో చీమకుర్తి మున్సిపల్ కమీషనర్ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 7 గంటల వరకు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ప్రదర్శన, ధరల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## బహుజనులు రాజ్యాధికారం కోసం శ్రమించిన వ్యక్తి కాన్షిరాం



చీరాల, మేజర్‌న్యూస్: బహుజన ఉద్యమ కారుడు నిజమైన అంబేద్కర్ వారసుడు మాన్యశ్రీ కాన్షిరాం 19వ వర్ధంతి సందర్భంగా అల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు చీరాల గడియారాస్తంభం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన చీరాల నియోజకవర్గం అధ్యక్షులు గొట్టెపాటి రవి కుమార్, జిల్లా ఇంచార్జి యస్. యన్. భగత్ సింగ్ మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్షిరాం అంటరాని సమాజాన్ని రాజ్యాధికారం సాధించటం కోసం పూలే, అంబేద్కర్ సిద్ధాంతంతో కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా సైకిల్‌యాత్ర చేసి బహుజనులను చైతన్యం చేసి అగ్రకులాలనుండి అధికారాన్ని గుంజుకొని భారత దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ని నాలుగు సార్లు పరిపాలన చేశారన్నారు. ఇప్పటికయినా బహుజనులు కాన్షిరాం బాటలో నడిచి మనువాదుల కుట్రను భగ్నంచేసి మన ఓట్లు మనమే వేసుకొని అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాకులు కుంచాల పుల్లయ్య, యాతం విజయ్, బోయేజు, తెళ్ల లక్ష్మయ్య, చుండూరి వీరయ్య, దుడ్డు పుల్లయ్య, జోసెఫ్, శేఖర్, ఆదాము, ఎలియా, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా స్వర్ణ ప్రీతం కృష్ణ



పొదిలి,మేజర్‌న్యూస్:తెలుగుదేశంపార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత కుమారుడు డాక్టర్ స్వర్ణ ప్రీతం కృష్ణ నియమితులయ్యారు. డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ స్వర్ణ ప్రీతం కృష్ణకు పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ ప్రీతం కృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన కొండ మంజులూరు విద్యార్థులు



పంగులూరు, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండ మంజులూరు విద్యార్థులు కోలలపూడిలో జరిగిన డివిజనల్ లెవెల్ ఆటల పోటీలలో ప్రతిభ చూపించి జిల్లా స్థాయికి సెలెక్ట్ అయ్యారని పాఠశాల హెచ్ఎం ఐ.అనిత అన్నారు. పదవ తరగతి విద్యార్థి కప్పెర జాన్ బాబు అండర్ 17 ఖో ఖో పోటీలకు , చొప్పరపు నవీన్ అండర్ 14 ఖో ఖో పోటీలకు, వల్లెపు రమ్య వాలీబాల్ పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. క్రీడాకారులను, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు హనుమయ్య విద్యార్థులను గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

## వై వి సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బా రెడ్డిని గురువారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి తో పాటు పలువురు వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలో ని రాజకీయాలపై వైవి సుబ్బారెడ్డి కొద్దిసేపు చర్చించారు. వై వి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో కొనకనమిట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరశంకర్ రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు ఏలూరు సంజీవరెడ్డి, పొదిలి నగర పంచాయతీ వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు మందగిరి రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## కాన్సర్ బాధితునికి 3 లక్షల యల్.ఓ.సి పత్రం అందజేత



పంగులూరు, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ అన్నారు. పంగులూరు గ్రామానికి చెందిన షేక్ మాబు సుభాని(40) గత కొద్దిరోజులగా కాన్సర్ వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్సల కోసం జె.పంగులూరు మండల టీడీపీ అధక్షుడు రావూరి రమేష్ బాబు ని సంప్రదించగా రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ద్వారా కాన్సర్ బాధితునికి 3లక్షల రూపాయల ముందస్తు యల్.ఓ.సి పత్రాన్ని మంజూరు చేశారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులకు రావూరి రమేష్ ఎల్ వో సి అందజేశారు .అడిగిన వెంటనే తమ బిడ్డ ఆరోగ్య సమస్యకు 3 లక్షల రూపాయల యల్.ఓ.సి పత్రాన్ని మంజూరు చేయించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు కి బాధిత కుటుంబ సభ్యులు కృతఘ్నుతలు తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌ను కలిసిన డైరెక్టర్ కుంచే వెంకటేశ్వరరావు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పొన్నూరు శాసనసభ్యులు, సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను భట్టిప్రోలు సాగు నీటి వినియోగదారుల సంఘం డైరెక్టర్ కుంచె వెంకటేశ్వరరావు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నరేంద్ర గారి యోగక్షేమాలను వెంకటేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు.కుంచె వెంకటేశ్వరరావు గత నాలుగు దశాబ్దాలుగా టిడిపి పార్టీకి చేసిన సేవలను వారితో పంచుకోవడం జరిగింది.వీరితోపాటు భట్టిప్రోలు సాగు నీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు డొక్కు శ్రీనివాసరావు తదితరులున్నారు.



## వైకుంఠనాధుని మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తిరుమల..తిరుపతి దేవస్థానం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్శనానికి రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా..లక్ష్మీపార్వతి దంపతులు భక్తి శ్రద్ధ,నిష్ఠలతో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని స్మరించుకుంటూ గురువారం మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల..తిరుపతి వచ్చి స్వామివారిని ఎన్నిసార్లు సందర్శించిన ఎంతో ఆహ్లాదకరముగా మొదటిసారి వచ్చినట్లే ఉంటుందని,ఆ కలియుగ నాధుని దర్శనం మనసుకు ఎంతో ఆహ్లాదకరం ఇస్తుందని వారి సందర్భంగా తెలిపారు. వారి వెంట భట్టిప్రోలు,ఐలవరం తెలుగుదేశం పార్టీనాయకులున్నారు.



## భాషా పదోన్నతులపై హర్షం



మార్కాపురం, మేజర్‌న్యూస్: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చించి, దసరా కానుకగా విజయదశమి రోజున రాష్ట్రంలోని మిగిలిపోయిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించారు. ఆనాడు ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా గల భాషా పండిత పోస్టులన్నింటినీ స్కూల్ అసిస్టెంట్ భాషలుగా ఉన్నతీకరణ ప్రక్రియకు క్యాబినెట్ ఆర్థిక శాఖ ఆమోదంతో శ్రీకారం చుట్టగా నేడు వారి తనయులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మిగిలిన భాషా పండితులకు కూడా పదోన్నతులు కల్పించి ఉన్నతీకరణ మహాయజ్ఞాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా పండిత పరిషత్ బాధ్యులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని మంత్రి నివాసంలో కలిసి సత్కరించి కృతజ్ఞతాభివందనాలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ అధ్యక్షులు యన్.సంపత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి యం.రవిచంద్ర కుమార్, రాష్ట్ర బాధ్యులు రాజబాబు, గిరి రాజ్, రాజేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అనగాని చొరవతో రహదారులకు మహర్దశ

- కూటమి ప్రభుత్వంలో రేపల్లె రహదారులకు మహర్దశ
- మంత్రి అనగాని చొరవతో రూ.16.20 కోట్లు మంజూరు



రేపల్లె, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వంలో అధ్వాన్నంగా మారిన రేపల్లె నియోజకవర్గంలోని రహదారులకు మహర్దశ పట్టనుంది మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో ప్రభుత్వం రేపల్లె నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.16.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. కాగా రేపల్లె నియోజకవర్గంలో రహదారులను గత వైకాపా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. దీంతో ప్రజలు గుంతలు తేలిన రహదారులతో నరకం అనుభవించారు. అప్పుడు ప్రతిపక్ష ఎమ్మెల్యేగా అనగాని సత్యప్రసాద్ రేపల్లె నియోజకవర్గ రహదారుల అధ్వాన్న పరిస్థితి గురించి ఎన్ని విజ్ఞప్తులు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అయితే వరుసగా 3 వ సారి గెలిచి కూటమి ప్రభుత్వంలో మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టిన అనగాని సత్యప్రసాద్ రేపల్లె నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ముఖ్యంగా నియోజకవర్గంలో రేపల్లె - నిజాంపట్నం, చందోలు -నిజాంపట్నం, పెనుమూడి -లంకవానిదిబ్బ రహదారులు పూర్తిగా రూపురేఖలు కోల్పోయాయి. నిజాంపట్నం నుంచి మత్స్యఉత్పత్తుల రవాణాకు వచ్చే వాహనాలు అధ్వాన్నమైన గుంతల రోడ్లతో తరచూ మరమ్మత్తుల గురై యజమానులు లక్షలు ఖర్చు పెట్టాల్సి వస్తుంది.. ఈ నేపథ్యంలో రేపల్లె నియోజకవర్గంలో రహదారుల దుస్థితిపై మంత్రి అనగాని పలుమార్లు సీఎం చంద్రబాబు, ఆర్ బి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రేపల్లె నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ వినతిపత్రాలు అందజేశారు. మంత్రి అనగాని విజ్ఞప్తితో ప్రభుత్వం రేపల్లె నియోజకవర్గంలో ఆర్ బి రోడ్ల అభివృద్ధికి రూ. మొత్తం రూ.16. 20 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో పెనుమూడి నుండి లంకెవానిదిబ్బ వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి రూ.10 కోట్ల 20 లక్షలు, - రేపల్లె - నిజాంపట్నం ఆర్ అండ్ బి రహదారి కి అభివృద్ధికి రూ. 3 కోట్లు, చందోలు బ్రిడ్జి - నిజాంపట్నం ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేసింది. మొత్తం రూ.16 కోట్ల 20 లక్షల నిధులతో రేపల్లె నియోజకవర్గంలో మంత్రి అనగానితో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ఆర్ అండ్ బి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.రేపల్లె రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు కావడంతో త్వరలోనే రోడ్ల సమస్యలు తీరుతాయని నియోజకవర్గంలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టు






పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొనే అండర్ -19 ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలుర జట్టు గురువారం పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో ఎంపికైంది. ఈ ఎంపికకు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 40 మంది క్రీడాకారులు ఆయా జూనియర్ కళాశాల నుండి పాల్గొన్నారని, స్థానిక జూనియర్ కళాశాల పిడి మేకల సీతారామరెడ్డి తెలిపారు. ఈ ఎంపికలో సీనియర్ క్రీడాకారులు ఎస్ కే. అహ్మద్, పిడి రవికిరణ్ రెడ్డి, వేణు పాల్గొన్నారు. ఈ ఎంపికలో 12 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు అన్నారు. వీరు త్వరలో జరగబోయే అండర్ -19 బాలుర రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీ ల లో పాల్గొంటారని ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ ఎం .చింపిరెడ్డి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన స్కూల్ గేమ్స్ సెక్రటరీ చింపిరావుకు, ప్రకాశం జిల్లా ఆర్ ఐ ఓ ఆంజనేయులుకు సీతారామరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**ఎంపికైన క్రీడాకారులు**

పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలకు చెందిన సిహెచ్. బాజీ బాబు, ఎన్. భరత్ కుమార్, ఐ .ప్రవీణ్ రెడ్డి, పి. నరేష్, డి. వినయ్, సి. లక్ష్మీనరసింహ, సిహెచ్ .నాగ వర్ధన్, ఎం. ఆంజనేయులు, ఐ. అనిల్, కే. మోహన్ రావు, విద్యానికేతన్ సింగరాయకొండకు చెందిన ఏ. రాధాకృష్ణారెడ్డి, సాయిబాబా సెంట్రల్ స్కూల్ కు చెందిన విక్రాం ట్ రాకు ఎంపికయ్యారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటాలే శరణ్యమని బాపట్ల జిల్లా ఎడ్ హాక్ కమిటీ అధ్యక్ష , కార్యదర్శులు కామ్రేడ్ పి. నాగేశ్వరరావు, కామ్రేడ్ బి. ప్రసాదరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ నాన్ గెజిటెడ్ అండ్ గజిటేడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రేపల్లె తాలూకా యూనిట్ ఎన్నికలు ఎన్నికల అధికారి డి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ భవిష్యత్ లో రాష్ట్ర నాయకత్వం ఇచ్చే ఆందోళన కార్యక్రమాలకు సన్నద్ధం కావాలని , ఉద్యోగులను సంసిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల అధికారి నాగేశ్వరావు మాట్లాడుతూ 11 పదవులకు గాను 11 నామినేషన్ మాత్రమే వచ్చినందున రేపల్లె తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ యూనిట్కు ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. వీరు మూడు సంవత్సరముల వరకు లేదా తదుపరి ఎన్నికలు నిర్వహించే వరకు ఆ పదవులలో కొనసాగుతారు అన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియకు చెరుకుపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులు కె.సాంబశివరావు సహా ఎన్నికల అధికారిగాను, బాపట్ల జిల్లా అడ్ హాక్ కమిటీ మెంబర్ బాపట్ల పట్టణ యూనిట్ కార్యదర్శి శ్రీ బి .రాజేష్ ఎన్నికల పరిశీలకులుగాను వ్యవహరించారు.

**నూతన కమిటీ**

**అధ్యక్షులు:** కే అంకమ రావు (ఆర్ అండ్ బి)
**సహాధ్యక్షులు:** కె. పృధ్వి గణేష్ (మెడికల్ ఆఫీసర్ సిహెచ్సి రేపల్లె)
**ఉపాధ్యక్షులు:** ఏ. చైతన్య తేజ (మెడికల్ ఆఫీసర్ సిహెచ్సి రేపల్లె.) కట్టుపల్లి సుమంత్. (అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రేపల్లె.) ఎం ఎల్లయ్య (ఎం పి హెచ్ ఎస్ (ఎం) సబ్ యూనిట్ రేపల్లె.) కార్యదర్శి గా కె ఎస్ వి గంగాధర్ రావు (జూనియర్ అసిస్టెంట్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ).సంయుక్త కార్యదర్శి జి శ్రీనివాసరావు (ఎం పి హెచ్ ఎస్ ఎం విశ్వేశ్వరం ) సోమేశ్వరరావు (జూనియర్ అసిస్టెంట్ ఎంపీడీవో ఆఫీస్ రేపల్లె) ఎం సురేంద్ర కుమార్. (వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, రేపల్లె మున్సిపాలిటీ) వుమెన్ జాయింట్ సెక్రటరీ: ఎస్ వెంకటరమణ (స్టాఫ్ నర్స్ సిహెచ్సి రేపల్లె) కోశాధికారి గా ఎస్ శ్రావణ కుమార్ (సీనియర్ అకౌంటెంట్ సబ్ ట్రెజరీ ఆఫీస్ రేపల్లె.) ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.ఈ ఎన్నికల ప్రక్రియకు చెరుకుపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులు కె.సాంబశివ రావు సహా ఎన్నికల అధికారిగాను, బాపట్ల జిల్లా అడ్ హాక్ కమిటీ మెంబర్ బాపట్ల పట్టణ యూనిట్ కార్యదర్శి శ్రీ బి .రాజేష్ ఎన్నికల పరిశీలకులుగాను వ్యవహరించారు.

## వై.వి.సుబ్బారెడ్డిని కలిసిన షేక్ బుజ్జి



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు వై.వి.సుబ్బారెడ్డిని మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన వైసిపి మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్) మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం ఒంగోలులోని వైవి నివాసగృహంలో సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బుజ్జి పుష్పగుచ్చం అందజేసి అనంతరం పలు రాజకీయ అంశాలను చర్చించడం జరిగిందని అదేవిధంగా కనిగిరి నియోజకవర్గంలో వైసిపి అభివృద్ధి ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులను వై.వి.సుబ్బారెడ్డి అడిగినట్లు షేక్ బుజ్జి అన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మారీటైం బోర్డుచైర్మన్ సత్య



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని కొండేపి గ్రామానికి చెందిన అద్దేపల్లి శ్రీనివాసరావు లక్ష్మిల కుమారుడు అద్దేపల్లి వెంకట సాయి మణికంఠ ప్రసన్న లక్ష్మి నూతన దంపతుల వివాహం సందర్భంగా వారి స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతానికి రాష్ట్ర మారీటైం బోర్డుచైర్మన్ దామచర్ల సత్యనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల నాయకులు బూదవాటి సోమయ్య, నన్నూరి సుబ్బరామయ్య, నేతి రవికుమార్, రావిపాటి వెంకటరామయ్య, ఆర్యవైశ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం పోకస్





చీరాల, మేజర్‌న్యూస్: సామాన్య ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించడానికి జీఎస్టీ 2.0 సంస్కరణలను ప్రభుత్వం అమలు చేస్తుందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక చీరాల ఏరియా హాస్పిటల్‌లో జీఎస్టీ 2.0పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితోఅవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నాయని ఆయన అన్నారు. వైద్యఆరోగ్యశాఖలో వైద్య పరీక్షలు, ప్రాణాధర మందుల మీద జీఎస్టి ఎంత శాతం తగ్గిందో ప్రజలకు తెలియ జేయాలని ఆయన చెప్పారు. ప్రజలు వినియోగించే ఎలక్ట్రానిక్ వస్తువులు, మందులు మీద జీఎస్టి భారం ప్రజలకు తగ్గించిందన్నారు. కలెక్టర్ వి.వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం జీఎస్టీ పై ఇచ్చిన ఆఫర్లను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఆయన అన్నారు. వైద్య సేవల్లో జీఎస్టీ బెనిఫిట్ ను ప్రజలకు అందజే యాలని ఆయన చెప్పారు. సామాన్య ప్రజలు భీమా చేసుకోవడానికి జీఎస్టీని18శాతం నుండి సున్నా శాతానికి ప్రభుత్వము తగ్గించిందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి ప్రాణాధార మందులకు 12 శాతం నుండి5 శాతానికి తగ్గించడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం జీఎస్టీ 2.0గురించి సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 19 వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో వారం రోజులు పాటు షాప్ ఫెస్టివల్స్ ను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలందరూ వినియో గించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిస్ట్రిక్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ పద్మావతి, ఏరియా హాస్పిటల్ సూపరెంట్ శ్రీకాంత్, గుంటూరు జీఎస్టి డిప్యూటీ కమిషనర్ కృష్ణ , చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల శ్రీనివాస రావు, చీరాలరెవెన్యూ డివిజనల్ అధికారి చంద్ర శేఖర్, తహసిల్దార్ గోపి కృష్ణ, వైద్య ఆరోగ్యశాఖ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామం టిడిపి కోట కావాలి: బొల్లా

పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామం టిడిపి కోట కావాలి అని మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ డైరీ ఆవరణలో కెయస్‌యస్ సభ్యుల బాధ్యతలపై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొల్లా నరసింహారావు మాట్లాడుతూ కెయస్‌యస్ సభ్యులే పార్టీ బలానికి పునాది అని ప్రతి ఇంటికీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలను చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి దశరథ రామయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, నొస్సం నాగేంద్ర చారి, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, దయండే శివశంకర్, పాలపర్తి వెంకటేశ్వర్లు, బద్దిపూడి మార్కు, ఆరె కొండ హరిప్రసాద్, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, కల్లూరి తిరుపతయ్య పాల్గొన్నారు.



## ప్రణాళికతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: డిఎంఎఫ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులలో ప్రతివారం పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, సమగ్ర శిక్ష అభియాన్ పబ్లిక్ హెల్త్, సిపిఓ, విద్యుత్, భూగర్భ ఘనులశాఖ ఇంజినీరింగ్ అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఇంజినీరింగ్ అధికారులు బృందంగా ఏర్పడి, సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ చెప్పారు. పనితీరులో నాణ్యత, చురుకుతనం ఉండాలని కలెక్టర్ చెప్పారు. వివిధ శాఖల ద్వారా బాపట్ల జిల్లా ఏర్పడిన నాటికి రూ.35 కోట్లు డి ఎం ఎఫ్ (జిల్లా మినరల్ ఫండ్) నిధులు ఉన్నాయన్నారు. అప్పటినుండి మూడున్నర ఏళ్లలో మరొక రూ.16 కోట్లు జిల్లాకు వచ్చాయన్నారు. మొత్తంగా రూ.51 కోట్ల నిధి జిల్లా మినరల్ ఫండ్ కింద ఉండగా వివిధ శాఖల ద్వారా వివిధ ప్రాంతాలలో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. 31 అభివృద్ధి పనులు చేపట్టడానికి రూ.48.28 కోట్లు అధికారికంగా మంజూరు అయ్యాయన్నారు. చీరాల ఓడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నిర్మిస్తున్న 167ఏ జాతీయ రహదారిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. 47 కిలోమీటర్ల పొడవున నిర్మించే ఈ రహదారి బాపట్ల జిల్లాలో 35 కిలోమీటర్లు ఉందన్నారు. రూ.1,065 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రహదారి పనులు బాపట్ల జిల్లాలో 95 శాతం పూర్తయ్యాయని, నవంబర్ నెలాఖరుకు ముగించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, సిపిఓ షాలేమ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టీ 2.0 ర్యాలీని ప్రారంభించిన జెసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌పై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాల కృష్ణ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. టి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని జేసి ప్రారంభించారు. మినీ స్టేడియం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి గోపాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి.2.0 సంస్కరణల కారణంగా వైద్య చికిత్సలు పొందుటకు నిత్యం ప్రజలు ఉపయోగించే మందులు, వైద్య పరికరాలు అలాగే అత్యవసర మందులు అందుబాటు ధరలో ఉండటానికి 12 శాతం నుండి 5 శాతం వరకు తగ్గించారు. చిన్నారులకు శిశువులకు ఉపయోగించే నాప్కిన్లు, డైపర్లు, ఫీడింగ్ బాటిల్స్‌పై, వ్యక్తిగత ఆరోగ్య భీమ అంశాలపై కూడా జి.ఎస్.టి 2.0 పూర్తిగా మినహా ఇంపు ఇచ్చారని, అలాగే



కాన్సర్ కారకమైన పొగాకు ఉత్పత్తులకు ప్రస్తుతం ఉన్న జి.ఎస్.టి 2.0ని 28 శాతం నుండి 40 శాతంకు పెంచారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు అవగాహనా కల్పించాలని వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, డాక్టర్లు, సూపర్ వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.టి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ యమ్. శ్రీనివాస నాయక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సూరిబాబు, ఆర్‌బిఎస్‌కె నోడల్ అధికారి డాక్టర్ భాగీరథి, జిల్లా మీడియా అధికారి బెల్లం నరసింహ రావు, ఇన్చార్జి మాస్ మీడియా అధికారి శ్రీనివా సరావు, డిప్యూటీ డెమో యమ్. సరోజినీ, హెల్ప్ స్వచ్ఛందసంస్థ పిడి బివి సాగర్, నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపకులు, పట్టణ ఆరోగ్య కేంద్రం ఆరోగ్యకార్యకర్తలు, పర్యవేక్షకులు, ఆశాలు పాల్గొన్నారు.



## మంచినీటి బోర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని ఒంగోలులో గురువారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కలిశారు. రాబోయే వేసవిలో నీటి ఎద్దటి తీవ్రతను ఎదుర్కొనే దశలో కనిగిరి పట్టణంలో బోర్లు ఏర్పాటు చేసి వాటి ద్వారానే నీటి సరఫరా చేసే విధంగా అందుకు ప్రత్యేక నిధులు 25 లక్షలు మంజూరు చేయాలని కోరారు. రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలు తయారు చేసి పంపితే మార్చిలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రాజ్య సభ సభ్యులు వైవి సుబ్బారెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ రాచపూడి మాణిక్యరావు, కో ఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, వైసీపీ నాయకులు రామునబోయిన శ్రీనివాసులు యాదవ్, పసుపులేటి అరుణోదర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ స్కూల్లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు గిద్దలూరు పట్టణం, పాములపల్లె రోడ్డులోని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కేక్ కట్ చేయించి చిన్నారులకు తినిపించారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిడతల రవితేజ, గిద్దలూరు మద్దిలేటి, బొర్రా రాఘవేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ యారవ



పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉందని రైతుల కోసం ప్రతి చర్యలో నిబద్ధత ఉందని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో గురువారం రైతులకు యూరియా, నానో యూరియా, డిఏపి పంపిణీ చేశారు. రైతులకు తగినంత యూరియా అందుబాటులో ఉందన్నారు. గ్రామ టిడిపి అధ్యక్షుడు గట్ల కొండారెడ్డి, టిడిపి నాయకులు మన్నె నర్సింహులు, వికావేరి రసూల్, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వ ప్రతినిధులు అశోక్ రెడ్డి అభిమానులు భారీ కేకులను ఏర్పాటు చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొమరోలులో ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఇంటి వద్ద ఆయా గ్రామ పంచాయతీల నుండి వచ్చిన నాయకులతో, తాటిచెర్ల మోటులో బోనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి కేకును కట్ చేయగా, రాజుపాలెంలో గోడి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో తమ అభిమాన నాయకుడు స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఘనంగా కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టుకొని వేడుకగా జరుపుకున్నారు. అలాగే దేవాలయాలలో ఆయన పేరిట పూజలు నిర్వహించి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఇంకా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ దేవదేవుళ్లను వేడుకోవడం జరిగింది. కార్యక్రమంలో మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అశోక్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన మండల వైసిపి నేతలు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: ఒంగోలులో తన నివాసంలో గురువారం రాజ్యసభ సభ్యులు, టీటీడీ మాజీ చైర్మన్ వైవి సుబ్బారె డ్డిని సంతనూతల పాడు మండల వైసీపీ నాయకులు, మాజీ జెసిఎస్ కన్వీనర్ కత్తినేని శ్రీనివాస్ రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పల్లెపాటి రామారావు, చిన్న, వేణు తదితరులు ఎంపీ సుబ్బారెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం చేతులు కలిపిన నేతలు



పామూరు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం కార్యక్రమం జరిగింది. విద్యార్థుల కోసం కూర్చునుటకు అవసరమైన 21 టేబుల్స్‌ను కనిగిరి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, పాఠశాల గుత్తి కొండలరావుకు అందజేశారు. ఈ సందర్భంలో సేవా స్ఫూర్తి కొనసాగిస్తూ కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ 10 టేబుల్స్, సోమిశెట్టి వెంకట నారాయణ 10 టేబుల్స్, కొప్పరపు వెంకట సుబ్బారావు 5 టేబుల్స్ ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బైరెడ్డి జయరామిరెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఉమ్మడిశెట్టి శ్రీను, ఇండ్ల వెంకట సత్యం, దర్శి ఏడుకొండలు, మెంటా నరసింహరావు, వాయినేని రాఘవ, కావేరి రసూల్, పత్తు మస్తాన్, మొగులూరు సుబ్రహ్మణ్యం, సింగరాజు శివకృష్ణ, గాజులపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైనికుడు మద్దసాని గోపికృష్ణకు నివాళి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల సర్వీస్‌లో ఉంటూ అకాల మరణం చెందిన బాపట్ల జిల్లా కంకటపాలెం గ్రామానికి చెందిన సైనికుడు స్వర్గీయ మద్దసాని గోపికృష్ణ పెద్దఖర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు, బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, రాయపూడి శ్రీనివాసరావు, డి.వెంకటేశ్వర్లు, వీరస్వామి రుక్మధర రావు, సింగయ్య, వసంతరావు, తదితర మాజీ సైనికులు ఉన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి సిగ్గు చేటు




ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డియర్ గవారిపై దాడి చేయడం సిగ్గుగా ఉందని రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘ అధ్యక్షులు తుల్లుబిల్లి అశోక్ అన్నాడు. గురువారం సాయంత్రం టిఆర్ గవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ డిఆర్ గవాయి మతోన్మాది రాకేష్ కిషోర్‌ను మతోన్మాదిగా పరిగణించి ఉరిశిక్ష విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల జేఏసీ నాయకులు మేడిది రవికుమార్ మేడికొండ లక్ష్మణ్ నారాయణ అల్లూరు శాంతారావు బి రాజు చక్రవర్తి ఆదిశేషు వెంకట్రావు కార్తి సుదర్శన్ లేబరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు శోభన్ పోతురాజు ఆంజనేయులు పాల్గొన్నారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు

# రహదారుల అభివృద్ధికి రూ.11.30కోట్ల నిధులు మంజూరు

### సీఎం, ఆర్ అండ్ బి శాఖ మంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని ప్రధాన ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి పలితంగా ప్రభుత్వం రూ 11.30 కోట్ల నిధులను మంజూరు చేసిందని టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. గురువారం పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని రహదారుల పరిస్థితి గత కొన్నేళ్లుగా అత్యంత దయనీయంగా ఉండడంతో గుంతలతో నిండిన రహదారులపై ప్రజలు నరకప్రాయమైన ప్రయాణాన్ని అనుభవించారని తెలిపారు. .సౌకర్యవంతమైన రహదారి సదుపాయాలు అందించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్ అండ్ బి శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కలసి వినతులు సమర్పించారని చెప్పారు. ఆయన నిరంతర కృషి ఫలితంగా కనిగిరి నియోజకవర్గానికి రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. కనిగిరి నుండి గార్లపేట వరకు 3 కోట్లు ,పామూరు టౌన్ -నెల్లూరు రోడ్డు వరకు 2.80 కోట్లు, సిఎస్‌పురం మండలం పెదగోగులపల్లి నుండి సి ఎస్ పురం వరకు 5.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే రహదారి పనులు ప్రారంభమవనున్నాయని చెప్పారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సూపర్ జిఎస్టీ -సూపర్ సేవింగ్స్ కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, పట్టణ టిడిపి యువత అధ్యక్షులు అచ్చాల రవి, టిడిపి నాయకులు షేక్ జంషీర్ అహ్మద్, చిరంజీవి, రోషన్ సంధాని, బుల్లా బాల బాబు, షరీఫ్, తెలుగు మహిళలు కరణం అరుణ, దొరసాని, వాజిద, 20 వార్డుల అధ్యక్షులు, బూత్ ఇంచార్జిలు, కెఎస్ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలలో దొంగతనాలకు పాల్పడిన ముద్దాయి అరెస్ట్

### 8 లక్షల విలువ గల దొంగలించిన సొత్తు స్వాధీనం



సూర్య ప్రతినిధి బాపట్ల: రెండు తెలుగు రాష్ట్రాలలో పగటిపూట ఇంటి దొంగతనాలకు పాల్పడే నిందితుడిని బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అతడి నుండి సుమారు 8 లక్షల విలువ గల దొంగసొత్తును పోలీస్ అధికారులు సీజ్ చేసినారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ముద్దాయి అరెస్ట్‌కు సంబందించిన వివరాలను గురువారం వెదుళ్ళపల్లిలోని జిల్లా సీసీఎస్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్ వెల్లడించారు. పల్నాడు జిల్లాకు చెందిన కోడిరెక్క విజయ్ కుమార్ పలు చోట్ల నేరలకు పాల్పడుతున్నారని చెప్పారు. వ్యసనాలకు సరిపోకపోవడంతో సులభంగా అధికంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో పగటిపూట తాళాలు వేసి ఉన్న ఇళ్లను ఎంచుకొని దొంగతనాలు చేస్తూ ఉంటాడని చెప్పారు. ఇటీవల కాలంలో బాపట్ల జిల్లా చీరాల సబ్ డివిజన్ లోని అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో, బాపట్ల సబ్ డివిజన్‌లోని సంతమాగులూరు, మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలలో పగటిపూట వరుస దొంగతనా లకు జరిగాయన్నారు. వరుసగా పగటి పూట దొంగతనాలు జరుగుతుండడంతో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ కేసుల ఛేదనకు ప్రత్యేక దృష్టి సారించారు. బాపట్ల సీసీఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ పి.ప్రేమయ్య నేతృత్వంలో ప్రాపర్టీ కేసులను ఛేదించేందుకు పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. నేరం జరిగిన ప్రదేశాల పరిధిలోని సిసి కెమెరాలను పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అత్యంత చాక చక్యంగా వ్యవహరిస్తూ, సరైన నిఘా వ్యవస్థ సమాచారం ద్వారా గురువారం చీరాల సబ్ డివిజన్‌లోని అద్దంకి, మెదరమెట్ల బైపాస్ రోడ్ జంక్షన్ వద్ద బాపట్ల జిల్లా సీసీఎస్ పోలీస్ అధికారులు ముద్దాయిని మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేసి దొంగలించబడిన చోరీ సొత్తును రికవరి చేశారు. నేరస్తుడిని పట్టుకోవడంలో చాక చక్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో సీసీఎస్ డిఎస్పీతోపాటు సీసీఎస్ సిఐ పి.ప్రేమయ్య, అద్దంకి పట్టణ సిఐ ఏ.సుబ్బరాజు, సీసీఎస్ ఎస్.ఐ బి.రాంబాబులు, సీసీఎస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జీఎస్టీతో వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు

### అవగాహన ర్యాలీలో జీజీహెచ్ సూపరిండెంట్ డా. మాణిక్యరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జీఎస్టీలో సంస్కరణల కారణంగా వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మమైన మార్పులు వచ్చాయని వీటిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని జిజిహెచ్ సూపరిండెంట్ డా. ఎస్. మాణిక్యరావు అన్నారు. జిజిహెచ్‌లో గురువారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో జీఎస్టీ సంస్కరణలు ప్రయోజనాల అనే అంశంపై అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. వైద్య రంగంలో వివిధ పరికరాల కొనుగోలు చేసే విషయంలో ప్రజల డబ్బు ఆదా అవుతుంది అని మాణిక్యరావు అన్నారు. అడ్మినిస్ట్రేటర్ అద్ధయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీఎస్టీ లో తగ్గిన ధరల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంవో డా. మాధవి లత, డిప్యూటి సూపరిండెంట్ డా. తిరుపతి రెడ్డి, హెచ్‌వోడి డా ప్రభాకర్, డెప్యూటీ సిఎస్ఆర్ఎన్‌వో డా. చెంచయ్య, నర్సింగ్ సూపరింటెడెంట్‌లు సంపూర్ణమ్మ, ధనలక్ష్మి, నర్సింగ్ స్కూల్, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## 'సూపర్ జీఎస్టీ' ప్రజల ఆరోగ్యానికి పెద్ద ఊరట : డా. హేమంత్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగర పరిధిలోని హెచ్‌సిజీ ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్‌లో డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సంయుక్తంగా 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్'పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డా. పి. హేమంత్ పాల్గొని జీఎస్టీ 2.0 సంస్కరణలు గురించి రోగులకు, వారి బంధువులకు వివరించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పట్ల ప్రజలంతా అవగాహన పెంచుకోవాలన్నారు. జీవిత, ఆరోగ్య భీమా సేవల్లో వివిధ రకాల మందులపై ఈ నూతన జీఎస్టీ వలన నగదు తగ్గుతోందన్నారు. జీవిత, ఆరోగ్య భీమా పాలసీలపై గతంలో విధించిన 18 శాతం పన్ను పూర్తిగా వినహాయింపు ఉంటుంది. జీఎస్టీ 2.0 ప్రజల ప్రజల రోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తూ, వైద్య ఖర్చుల్లో భారీగా ఆదా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేడియోషన్ ఆంకాలజిస్ట్ డా. ఆర్,వి రఘునంధన్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. ఏ. దీప్తి, సెంటర్ మేనేజర్ డా. డి. లక్ష్మీ నరసింహాం, అనస్థీషియా డా. బి.వి నారాయణ, ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బంది జిల్లా మేనేజర్ సిహెచ్ కిరణ్ కుమార్, టీం లీడర్స్ టి. నారాయణ, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సమాయత్తం కావాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధులుగా చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.కిరణ్ కుమార్ అన్నారు. కనిగిరి మండలం కంచర్లవారిపల్లి, లింగారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు .విద్యార్థులకు షెడ్యూలుకు అనుగుణంగా సిలబస్ బోధన, విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. ఎఫ్ఎ 2 పరీక్షలు వచ్చే వారం నుండి జరుగుతాయని టైమ్ టేబుల్ ప్రకారం పకడ్బందిగా పరీక్షలు నిర్వహించాలన్నారు. కెరీర్ గైడెన్స్ గురించి పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. నూతనంగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు పూర్తి అయినందున వారికి శిక్షణ ఇచ్చి సోమవారం





నుంచి విధులకు హాజరయ్యేలా ఉత్తర్వులు ఇస్తామన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత దాదాపు తీరుతుందన్నారు .

**కిచెన్ గార్డెన్ బాగుంది – డీఈఓ**

లింగారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కిచెన్ గార్డెన్ పెంపకం బాగుందని డీఈఓ ఎ.కిరణ్ కుమార్ అభినందించారు. పాఠశాల ఆవరణ మొత్తం కూరగాయల మొక్కలు, పూల మొక్కలతో ఆహ్లాదకరంగా తయారు చేశారన్నారు. మధ్యాహ్న భోజన పథకం రుచిగా, నాణ్యంగా అమలు చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు జి.కోటిరెడ్డి, ఉపాధ్యాయులను అభినందించారు. డీఈఓ వెంట ఎంఈఓలు డివి సుబ్బారావు, వివి నారాయణ రెడ్డి, రాజాల కొండారెడ్డి ఉన్నారు.



## హాజీపురంలో కెఎస్ఎస్ సభ్యుల సమావేశం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామాపార్టీ అధ్యక్షులు గాయం సుధాకర్ రెడ్డి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి అధ్యక్షతన, బూత్ ఇంచార్జ్ గాయం రామిరెడ్డి హాజీపురం గ్రామంలో కుటుంబ సాధికారిక కెఎస్ఎస్ కమిటీ సభ్యులతో మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో కెఎస్ఎస్ సభ్యుల విధి విధానాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ గాయం సుబ్బారెడ్డి, మండల ఎస్సీ సెల్ నాయకులు తాతపూడి బుజ్జి, గోన ఇర్మియా, మన్నెం ప్రసాద్, దంతల ప్రభాకర్, గోన డేవిడ్, ఉస్తేల బెంజిమెన్, ఉస్తేల సురేష్, దారా రాజేష్, గద్దె వెంకటరామయ్య, సానికొమ్ము వెంకటేశ్వర్లు, మండల తెలుగుదేశం నాయకులు దేవి రెడ్డి రఘునాథ కాశిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, బలసాని కోటయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, హాజీపురం కెఎస్ఎస్ సభ్యులు, మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.




## పౌష్టికాహారంతో రక్తహీనం దూరం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలలోని పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను ప్రారద్రోలవచ్చని ఐసీడీస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరి అన్నారు. కర్లపాలెం మండలం పేరలి జడ్పి హైస్కూల్ లో ఐసీడీస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లల హక్కులు, వ్యక్తిగత పరిశుభ్రత,వివిధ రకాల హెల్ప్ లైన్ గురించి వివరించారు. బాలికలకు అతలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ,ఆరోగ్య,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

# బండారు బాలమ్మకు టిడిపి నేతలు నివాళి





పామూరు, మేజర్‌న్యూస్: అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బండారు బాలమ్మ(70) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె పార్ధీవదేహానికి గురువారం టిడిపి నేతలు ఆమె భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, అయ్యవారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), గ్రామ మాజీ సర్పంచ్ మార్నేని మాలకొండయ్య, మార్నేని మాల్యాద్రి, గోళ్ళ వీరబాబు, దనెంకుల రవి, పోకా శ్రీను, దేవరపు రమణమ్మ, బండారు మాలకొండరాయుడు, బండారు రాజా, కందుల పిచ్చిరెడ్డి, మన్నం సాయి, బండారు ప్రవీణ్, రామ్మోహన్, చీమలదిన్నె రవీంద్రబాబు, జింకా మధు తదితరులు పాల్గొని భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## ఫైర్‌క్రాకర్ గూడెం సందర్శించిన ఆర్డిఓ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈ నెల 20వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ఫైర్ క్రాకర్ గూడెం ఒంగోలు ఆర్డిఓ కళావతి మండలం పరిధిలోని సతుకుపాడులో బాణా సంచనాలు అమ్మకాలు నిర్వహిస్తున్న గూడెంను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. మీ సందర్భంగా బాణాసంచా అనుమతులు రక్షణ ఏర్పాటు పరిశీలించినట్లు ఆమె తెలిపారు. ఈ అమ్మకాల నిర్వహించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా నిర్వాహకుడైన భాస్కర్‌ని పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అధిక ధరలకు అమ్మకాలు చేపట్టలాదని మందలించారు. ఆర్డీవో వెంట తాసిల్దార్ పి.మురళి, ఆర్ఐ ప్రసన్నలక్ష్మి, వీఆర్వోలు చైతన్య, మధు పాల్గొన్నారు.



## బాలికా సాధికారతపై వ్యాసరచన పోటీలు

చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అంతర్జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు అక్టోబర్ 11న జరగనున్నాయని దానిలో భాగంగా యడ్లపాడు హైస్కూల్లోనే బాలికలకు డ్రాయింగ్,బాల్య వివాహాల నిర్మూలనపై వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు చుండూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల తెలిపారు.గురువారం హైస్కూల్లో జరిగిన సమావేశంలో శకుంతల మాట్లాడుతూ ప్రతి సంవత్సరము అక్టోబరు11వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.ఇది బాలికలకు మహిళలు సమాన అవకాశాలు సాధికారత కోసం ప్రత్యేకంగా గుర్తించబడిందన్నారు. 2011లో నైటేడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ దీనిని ఆమోదించారు అన్నారు.మహిళ సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాలతో బాలికలకు ముందుగా వ్యాసరచన పోటీలు నిర్వహించి అక్టోబర్ 11వ తేదీన జరిగే బాలికల దినోత్సవం వేడుకలలో బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు, అంగన్వాడి కార్యకర్తలు మహాలక్ష్మి, శాంతకుమారి, భ్రమరాంబ,శివ పార్వతి,చెంచులక్ష్మి, బాలికలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని వాణి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్–19 అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సి పల్ కిలారి సింధు గురువారం తెలిపారు. ఈ నెల7వ తేదీ సింగరాయకొండ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో జరిగిన అథ్లెటిక్స్ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో బాలికల విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న తాట వాణి ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ విద్యార్థిని వచ్చే నెలలో ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి అండర్–19 పోటీల్లో



పాల్గొంటుందని వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి చెప్పారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బి.వెంకటేశ్వరమ్మ, తల్లిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థినికి అభినందించారు.





## బిట్రగుంట గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామాన్ని జడ్పీ సీఈఓ చిరంజీవి గురువారం సందర్శించారు. ఈ గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తాగునీటి సమస్య ఏమైనా ఉన్నాయని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీ దుకాణాలు టిఫిన్ దుకాణాలను తాగిపడేసిన టీ కప్పులను డస్ట్ పిన్‌లో వేయాలని ఎక్కడపడితే అక్కడ వేలాదని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు గ్రామ ప్రజలు స్పందించి గత 15 రోజుల నుంచి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు గ్రామ ప్రజలు జడ్పీ సీఈఓ దృష్టికి తీసుకుని వెళ్లారు వాటర్ ట్యాంక్‌ను ప్రతి 15 రోజులు ఒకసారి కోఆర్డినేషన్ చేయించాలని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. వీరి వెంట ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి జిఎస్టీపై అవగాహన ఉండాలి: ఎంపీడీవో

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నాగిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్‌పై వైద్యశాలకు వచ్చిన ప్రజలకు వైద్యశాఖ సిబ్బందికి గురువారం అవగాహన కల్పించడం జరిగింది. వెలిగండ్ల ప్రభుత్వ వైద్యశా లలో జీఎస్టీ పై వైద్యశాలకు వచ్చిన ప్రజలకు గ్రామ స్తులు, వైద్య సిబ్బందికి నిర్వహించిన అవగా హన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరూ జీఎస్టీపై



అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శులు సంధ్యారాణి, గిరిధర్, ధనుంజయ్ రాజశేఖర్ వెలిగండ్ల, నాగిరెడ్డిపల్లి వైద్య శాఖ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వహించాలి

**హెూంగార్డుల డ్రిల్ పరేడ్ను పరిశీలించిన జిల్లా రిజర్వు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్**

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: విధుల్లో అలసత్వం వహించకుండా అంకిత భావంతో పనిచేసి హెూంగార్డులు పేరు తెచ్చుకోవాలని బాపట్ల జిల్లా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ సూచించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం గ్రౌండ్లో హెూంగార్డుల డ్రిల్ పరేడు బాపట్ల జిల్లా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల సబ్ డివిజన్లోని 15 పోలీస్ స్టేషన్లో, సర్కిల్ ఆఫీసులకు చెందిన హెూంగార్డులందరూ డ్రిల్ పరేడ్‌లో పాల్గొన్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ శరీర దారుఢ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. ఆరోగ్యంగా ఉండాలంటే



ప్రతిరోజూ వాకింగ్, జాగింగ్ వ్యాయామాలు చేయాలని సూచించారు. విధి నిర్వహణలో ఎవరైనా ఇబ్బందులకు గురైనట్లయితే ఉన్నతాధికారులకు తెలియపరచాలని చెప్పారు. హెూంగార్డులకు సంబంధించిన వెల్ఫేర్ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. డ్రిల్ పరేడ్ల సబ్ డివిజన్ పరిధిలోని హెూంగార్డులు పాల్గొన్నారు.

# పని చేయకుండా షికార్లు చేస్తున్నారా...?

-పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం ఎందుకు
-ఒఎంసి ఆర్ఐలపై ఎమ్మెల్యే దామచర్ల ఆగ్రహం
-అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచన
- ట్రంకు రోడ్డు వ్యాపారులకు మరోసారి నోటీసులు ఇవ్వాలని ఆదేశం
-ఒంగోలు కార్పొరేషన్ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే జనార్ధన్



ఒంగోలు కార్పొషన్, మేజర్ న్యూస్: " చేయాల్సిన పనులు చేయకుండా షికార్లు చేస్తున్నారా...? మీరు ఆ సీట్లలోకి వచ్చి కూడా సంవత్సరం అయ్యింది. పన్నుల వసూళ్లలో పురోగతి లేదు. కొత్త పన్నులు వేయడం లేదు. కార్పొరేషన్‌కు ఆదాయం పెంచే మార్గలను వదిలేశారు. మీవల్ల కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఉంది. మీరు పనిచేయకపోతే పక్కకు తప్పుకోండి. ఖాళీగా కూర్చునే కుర్చీలు చాలా ఉన్నాయి. అందులోకి వెళ్లి కూర్చొండి" అని ఒంగోలు కార్పొరేషన్ రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లపై స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలు నగరంలో జరుగుతున్న అభివృద్ధి క్యాక్రమాలపై నగరపాలక సంస్థ అధికారులతో గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన సమీక్షించారు. ఒంగోలు నగర పాలక సంస్థకు వసూలు కావాల్సిన ఆస్థిపన్ను, నీటి పన్నులను వసూలు చేయడంలో రెవిన్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దామచర్ల పదే పదే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్థిపన్ను, నీటి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు వసూలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని, కొత్త పన్నులు వేసి కార్పొరేషన్‌కు ఆదాయం తీసుకు రావడంలోనూ నిర్లక్ష్యంగానే ఉన్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ ఏడాది వసూలు కావాల్సిన ఆస్థిపన్ను, నీటి పన్నుల వివరాలు, పెండింగ్ బకాయిల వివరాలు, ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సిన పన్ను బకాయిలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.59 కోట్లు పన్నులు వసూలు చేయాల్సి ఉండగా కేవలం సుమారు రూ.20 కోట్లే వసూలు చేయడం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. పాత బకాయిల వసూలలోనూ పురోగతి ఉండటం లేదన్నారు. ఒక్కో ఆర్ఐ కింద 12 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, వారంతా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మీకు పని చేయడం చేతకాక పోతే పక్కకు తప్పుకోవాలని, ఆ బాధ్యతలు వేరే వారికి అప్పగిస్తామని హెచ్చరించారు. పన్నుల వసూల్లు సక్రమంగా ఉంటే కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించడానికి అవకాశం ఉంటుందన్నారు. పద్ధతి మార్చుకొని పన్నుల వసూళ్లలో పురోగతి సాధించాలని సూచించారు. మరో రెండు నెలల్లో ట్యాక్స్ కలెక్షన్‌లలో గణనీయమైన ప్రగతి సాధిస్తామని రెవిన్యూ అధికారి బాస్కర్ ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు. కార్పొరేషన్ ద్వారా కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు, కార్పొరేషన్ ఆర్థిక పరిస్థితులపై ఎమ్మెల్యే తౌలత ఆరాతీశారు. గత ప్రభుత్వంలో చేసిన పనులు, ప్రస్తుత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి సుమారు రూ.100కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉందని కమిషనర్ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, బిల్లుల చెల్లింపులకు సంబంధించి ఎమ్మెల్యే ఆరాతీశారు. ఆవివరాలను అకౌంటెంట్ శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. నగరంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు వాటి పురోగతిపై ఎమ్మెల్యే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి క్యాక్రమాలు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ట్రాంకురోడ్డు విస్తరణ పనుల పురోగతిపై టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రంకురోడ్డును 80 అడుగులు విస్తరించేందుకు వ్యాపారులకు మరోసారి నోటీసులు జారి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ట్రంకు రోడ్డు విస్తరణకు వ్యాపారుల నుంచి విల్లింగ్స్ తీసుకోవాలని, వీలైనంత త్వరగా విస్తరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యాపారులకు నష్టపరిహారం కావాలా...? టిడిఆర్ బాండ్లు కావాలా...? ప్రత్యామ్నాయ షాపులు కావాలా..! అనే వివరాలను స్పష్టంగా సేకరించాలని సూచించారు. ఇంకా కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై ఎమ్మెల్యే సమగ్రంగా సమీక్షించారు. అధికారులంతా కలిసి కట్టుగా పనిచేసి ఒంగోలు నగర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. సమావేశంలో కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు, ఇంజనీర్ ఏసయ్య, అసిస్టెంట్ సిటి ప్లానర్ సుధాకర్, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, పలువురు కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా సమస్యలు

ఒంగోలులో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

పశ్చిమ ప్రాంతంలో రోడ్ల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

ఒంగోలు ఆర్టీసికి ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించాలి

సిఎం చంద్రబాబును కోరిన ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గురువారం వెలగపూడి లోని సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాలలో బాగా వెనుకబడి ఉన్నందున, దాని పరిధిలో భూ సేకరణ జరిగిన ఒంగోలు విమానాశ్రయం నిర్మాణ అనుమతులు త్వరితగతిన పొంది, పనులు మొదలు పెట్టడం గురించి మాట్లాడారు. కొండపి, కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 39రోడ్లు పునర్నిర్మాణానికి పి.యం.జి.ఎస్.వై పథకం క్రింద రూ. 135 కోట్లు మంజూరు చేయించడం గురించి, కోస్టల్ కారిడార్ రోడ్డు నిర్మాణం గురించి, పిఎం ఈ-బస్ సేవా పథకం క్రింద ఒంగోలులోని ఏపిఎస్ఆర్టీసికి ఎలక్ట్రిక్ బస్సులను కేయించాలని కేంద్రంతో సంప్రదించి వాటిని త్వరితగతిన ఏర్పాటు చేయవల్సిందిగగా ముఖ్యమంత్రి కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కేంద్రంతో సంప్రదించి ఒంగోలు విమానాశ్రయం, పి.యం.జి.ఎస్.వై పథకం క్రింద రోడ్లు, కోస్టల్ కారిడార్ రోడ్డు, ఒంగోలు ఆర్టీసికి ఎలక్ట్రిక్ బస్సులు త్వరలోనే మంజూరు చేస్తానని తెలియజేశారు.

## మాగుంటను కలిసిన రాచగర్ల వెంకట్రావు కుటుంబం


ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఒంగోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. మాగుంట కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో సత్కరించారు.



## ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలి


సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవల పట్ల ప్రజల్లో సంతృప్తిస్థాయి పెరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులు - మందుల పంపిణీ, దేవాలయాల్లో మౌలిక సదుపాయాలు, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ రోజున ప్రగతి, ఎస్సి ఎస్టి అత్యాచార నిరోధ చట్టం కింద బాధితులకు పరిహారం చెల్లింపు, ఎస్సి కార్పొరేషన్ ద్వారా తీసుకున్న వాహనాలు, రెవిన్యూ సేవలు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రీ అసెస్మెంట్, తదితర అంశాలపై జిల్లాలవారీగా సమీక్షించారు. కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసు హాజరయ్యారు. పరిసరాల శుభ్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది నిరంతర పర్యవేక్షణ అవసరమని సీఎస్ చెప్పారు. ప్రజలకు అందుతున్న వివిధ సేవలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం అభిప్రాయాలను సేకరిస్తున్నందున విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదు అని స్పష్టం చేశారు. రెవెన్యూ సర్వీసులు, దర్శన సమయాలలో దేవాలయాల్లో అందుతున్న సేవలు, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల విషయంలో జరుగుతున్న రీ అసెస్మెంట్, ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద బాధితులకు పరిహార పంపిణీలో జాప్యము, నిర్లక్ష్యం ఉండకూడదు అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, డిఆర్డిఏ పిడి నారాయణ, జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి రజనీకుమారి, డీఎస్ఓ పద్మశ్రీ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వరలక్ష్మి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## పేదల ఆరోగ్యానికి ఆర్ధిక భరోసా

- 36 మందికి రూ 65 లక్షల 36 వేలు సిఎం రిలీఫ్ మంజూరు
- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పేదల ఆరోగ్యానికి సిఎం రిలీఫ్ కొండంత ఆర్ధిక భరోసా అని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో 36 మందికి రూ 65 లక్షల 36వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యింది. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ప్రజలు ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు ఉన్నారు.

# జిఎస్టీ సంస్కరణలతో ప్రజా జీవన ప్రమాణాలు మెరుగు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వస్తు సేవ పన్ను తగ్గింపుతో ఉత్పత్తులు పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పల్లికోన సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత అన్నారు. గురువారం సూరేపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవాలలో భాగంగా జీఎస్టీ తగ్గింపు పై మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా జీఎస్టీ సంస్కరణల విధానం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం జీఎస్టీ తగ్గించటం ద్వారా ప్రభుత్వానికి నష్టం వచ్చిన ప్రజలకు మేలు చేయాలని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి ఏఎన్ఎం అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



**బాలిక సాధికారతపై బాలికలకు వ్యాసరచన పోటీలు**

అక్టోబర్ 11న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం సూరేపల్లి హైస్కూల్లోనే బాలికలకు డ్రాయింగ్ బాల్య వివాహాల నిర్మూలన పై వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు సూపర్వైజర్ సునీత తెలిపారు. ఈ సమావేశంలో సునీత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష సామాజిక ఆర్థిక విద్య ఆరోగ్య సంబంధిత సమస్యలపై అవగాహన కలిగించటం వాటి పరిష్కారానికి ప్రేరేపించడం బాలిక దినోత్సవ ప్రధాన ఉద్దేశం అన్నారు.

## జిఎస్టీపై అవగాహన సదస్సు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: జిఎస్టీ వస్తు సేవా పన్నులు తగ్గిం చడం ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యా లయంలో వెల్ఫేర్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ సంస్కరణలను చేపట్టింద న్నారు. గ్రామాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వేలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



## యాజలి హైస్కూల్లో బాలికాదినోత్సవం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఐసీడీస్ బుద్దాం సెక్టార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు యాజలి హై స్కూల్ లో జరిగాయి. ఈ సందర్భంగా కిషోరీ బాలికలకు సూపర్వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో బాలికలకు, ఎస్సై రైటింగ్,పరుగు పందెం, మ్యూజికల్ చైర్స్, థ్రోబాల్,స్పీడ్ వాక్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాజలి హైస్కూల్ ఉపాధ్యాయులు,అంగన్వాడీ కార్యకర్తలు,పాల్గొన్నారు



## మోటార్ సైకిల్‌ని ఢీ కొట్టిన బొలెరో - ఒకరి మృతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని మేడపి నుండి పుల్లలచెరువు మండలం మానేపల్లి ప్రధాన రహదారి మేడపి సమీపంలోని వీర్ల గుడికి దగ్గరలో ఎదురుగా ఎదురుగా మోటార్ సైకిల్ బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం పుల్లల చెరువు మండలం ఐటివరం నుండి బొలెరో వాహనం కొంతమంది వ్యక్తులతో గుడికి వెళుతుండగా అదే రోడ్డులో మేడపి నుండి ఐటివరం వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ రెండు వాహనాలు ఢీకొన్నాయి. గణపవరం గ్రామానికి చెందిన మంద జాన్ పాల్ కుమారుడు వీరయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మరో యువకులకు గాయాల పాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే త్రిపురాంతకం ఎస్ఐ శివ బసవరాజ్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతి చెందిన పీరయ్యను ఎర్రగొండపాలెం పోస్టుమార్టం నిమిత్తం తరలిం చారు. గాయపడిన ఇరువురి యువకులను మెరుగైన వైద్యం కోసం వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై శివ బస్వరాజ్ తెలిపారు.

## వ్యవసాయ-శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబడి



రేపల్లె, మేజర్‌న్యూస్: పొలంబడి కార్యక్రమం అంటే రైతుల పొలాల్లో నిర్వహించే ఒక క్షేత్రస్థాయి విద్యా కార్యక్రమం అని మండల వ్యవసా య శాఖ అధికారి మహేష్ బాబు తెలిపారు. గురువారం రేపల్లె మండలం లోని ఉప్పూడి గ్రామంలో వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు విత్తనం ఎంపిక నుంచి పంట విక్రయం వరకు ఉన్న అన్ని దశల్లో శాస్త్రీయమైన లాభదాయకమైన వ్యవసాయ పద్ధతులను నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నాణ్యమైన కలుషితాలు లేని ఆహారోత్పత్తులను సాధించ వచ్చు తెలియజేసి నారు. శాస్త్రీయ పంట సాగు పద్ధతులు విత్తనం ఎంపిక, విత్తన శుద్ధి, ఎరు వుల యాజమాన్యం, పురుగుమందుల వాడకం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పిం చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పార్ ప్రయోగం క్షేత్ర స్థాయిలో వాడే పురుగు మందుల గురించి అవగాహన కల్పించారు. జీవన ఎరువులు అయిన పి ఎస్ బి మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ భవాని, పొలంబడి రైతులు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా క్రాకర్స్ అమ్మితే చట్టపరమైన చర్యలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి.సాంబశివయ్య, వారి సిబ్బంది పెద్దారవీడు గ్రామం హనుమాన్ జంక్షన్ (కుంట) గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా క్రాకర్స్/టపాసులు అమ్ముతారు అనే అనుమానంతో వివిధ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా క్రాకర్స్ ను కలిగి ఉండడం లేదా అమ్మడం చట్టరీత్యా నేరమని అట్లు ఎవరైనా చేసిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని తెలపడం అయినది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో దీపావళి పండుగ సందర్భంగా ఎవరు కూడా అనుమతులు పొందకుండా క్రాకర్స్ అమ్మరాదని, తగిన అనుమతులు పొంది తగు జాగ్రత్తలతో వ్యాపారం చేసుకోవాలని. అవి పేలుడు పదార్థాలు కావున అవి నిలువ ఉంచే, అమ్మే ప్రాంతాలలో చుట్టుపక్కల వారికి కూడా అపాయం సంభవించే అవకాశం ఉంటుంది కావున ఎవరైనా ప్రజలు క్రాకర్స్ అమ్ముతున్న లేదా నిలువ చేసి ఉన్న యెడల పెదారివీడు ఎస్సై గారికి కానీ, డైల్ 112 కి గాని కాల్ చేసి తెలియజేసిన యెడల సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి క్రాకర్స్ ను నిలువ ఉంచిన లేదా అనుమతులు లేకుండా అమ్ముతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది. ఈ విధంగా క్రాకర్స్‌కు సంబంధించిన సమాచారం ఇచ్చి మనల్ని మనం అపాయాల నుండి రక్షించుకోవాలని ఎస్ఐ తెలియజేయడం జరిగింది.

## గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గ్రామ వీఆర్ఏ జిల్లా 9వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గురువారం వెలిగండ్ల మండల తాసిల్దార్ కార్యాలయమునకు రాష్ట్ర, జిల్లా నాయకులు పి.జ్యోతి, జి.శ్రీనివాసులు వీఆర్ఏలతో కలిసి డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం డిప్యూటీ తాసిల్దార్ ఎం. వి శ్రీనివాసరావుకి అందజేయడం జరిగినది. అనంతరం జిల్లా సిఐటియు నాయకులు జి.శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు రెవిన్యూ డిపార్ట్మెంట్లో దిగువ స్థాయిలో పనిచేస్తూ ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉన్నారని, డిపార్ట్మెంట్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, గ్రామంలో నివసిస్తూ అనునిత్యం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పేరుకు మాత్రం పార్ట్ టైం ఉద్యోగులుగా, కానీ రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారని వారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో చర్చించి వీఆర్ఏల సమస్యలు పరిష్కారానికి ప్రకాశం జిల్లా కమిటీ కృషి చేస్తుందని ,అక్టోబర్ ఆరవ తేదీ నుండి 20వ తేదీ వరకు వీఆర్ఏ ప్రమోషన్ కొరకు పోరాటం చేయాలని ,అక్టోబర్ 13, 14 ,15 తేదీల్లో నిరాహార దీక్షలు విజయవాడ ధర్నా సెంటర్లో చేయాలని, నవంబర్ 1 ,2 తేదీల్లో ఒంగోలు జరిగే జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ రాయల మాలకొండయ్య, మండలవీఆర్ఏ యూనియన్ ఉపాధ్యక్షులు కే స్రవంతి, ప్రభాకర్ రావు పాల్గొన్నారు.




## విద్యతో పాటు క్రీడలు కూడా అవసరం

రేపల్లె , మేజర్‌న్యూస్: విద్యార్థులకు విద్యతో పాటు ఆటలు కూడ ముఖ్యమని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని భాష్యం చైర్మన్ రామకృష్ణ రూపొందించడం జరిగిందని భాష్యం స్కూల్ జోనల్ అధికారి శ్రీమన్నారాయణ తెలిపారు. గురువారం పట్టణంలోని భాష్యం స్కూల్ నందు భాష్యం ఒలంపస్ ను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జోనల్ అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తద్వారా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు విద్యార్థి ఆరోగ్యంగా ఉంటే విద్యలో కూడా రాణిస్తారని సూచించారు. సబ్ జోనల్ అధికారి రాము మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతో పాటు క్రీడారంగం పట్ల కూడా విద్యార్థులకు మక్కువ చూపిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ భీమ్ రాజ్ , హెచ్ .మ్. వసుంధర, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ రావు, విద్యార్థులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మరణించిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఎవరు ఏమనుకున్నా తాను నమ్మిన సిద్ధాంతానికే కట్టుబడి ఉంటూ కూచినపూడి, గరువుపాలెం గ్రామాలలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నాను అంటూ గ్రామ ప్రజలకు భరోసా కల్పించిన రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము ఈ మేరకు కూచినపూడి పంచాయతీ పరిధిలో గల శ్రీపురం కాలనీకి చెందిన తుమ్మల శ్రీను, పుల్ల మెరక ఎస్సీ కాలనీకి చెందిన కొక్కిలిగడ్డ చెంచయ్య, పులివర్తి నాగేంద్రమ్మ, లింగినేని వారి పాలెం గౌడపాలెంకు చెందిన మోర్ల వీరస్వామి, మరియు ఎస్టీ యానాది కాలనీకి చెందిన గుణ్ణం రంగమ్మ, దున్నవారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన దున్న రాణి వీరందరూ ఇటీవల అకాల మరణానికి గురయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసద్ ఆదేశాల మేరకు గురువారం వారి గ్రామాలను సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడకండి టిడిపి పార్టీ మరియు మంత్రి అనగాని సత్యప్రసాద్ మీ కుటుంబాలకు అండగా ఉంటారని వారికి వారందరికీ భరోసా ఇచ్చి వారందరి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కేసన ఎల్లారయ్యా, ఎంపీటీసీ రామారావు, దున్నా బుజ్జి, సర్దార్, పులంగం దుర్గ, కొలసాని సురేష్, అర్జ అర్జున్, గ్రామస్తులు పాల్గొన్నారు.





## మానసిక వికలాంగుల స్కూలుకు ఆర్థిక సాయం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: శ్రీ వివేకానంద హైయర్ సెకండరీ పాఠశాల-గిద్దలూరు. 12వ తరగతి 1969-70 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము సందర్భంగా గిద్దలూరులోని ఆదిఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా నడపబడుతున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో, పాలుగుళ్ల త్రిమూర్తి రెడ్డి, ఎం.రామచంద్రారెడ్డి ( రిటైర్డ్ మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ), జె.ఆర్ శ్రీనివాస రావు, సెయింట్ షాలేం ఎయిడెడ్ యూపీ స్కూలు కరస్పాండెంట్ గిద్దలూరు, పి.విక్టర్ పాల్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ ఈదర గోపాల్ రెడ్డికి రూ.5వేలు పాఠశాల ఖర్చుల నిమిత్తం కొరకు అందజేయడం జరిగింది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# డ్రగ్స్ మాదక దవ్యాల నియంత్రణపై అవగాహన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఈగల్ చీఫ్ ఐజిపి ఆకే రవికృష్ణ, ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్ సూచనలు మేరకు చీరాల ఇంజనీరింగ్ కాలేజ్ చీరాలలో చీరాల డిఎస్పీ మోయిన్, రూరల్ సీఐ శేషగిరిరావు, బాపట్ల ఈగల్ సెల్, చీరాల సబ్ డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో డ్రగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం గురించి వివరంగా తెలియజేశారు. డ్రగ్స్ శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను మాత్రమే కాకుండా కుటుంబాలను కూడా దెబ్బతీస్తాయని



స్పష్టం చేశారు. యువతలో ఆసక్తి, స్నేహితుల ఒత్తిడి వంటి కారణాల వల్ల ఈ వ్యసన బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులుగా తమ భవిష్యత్తు బాధ్యత ఎంత ముఖ్యమో వారికి సూచించారు. విద్యార్థులకు చిన్న వయసులోనే డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కల్పించాలి. తరగతి గదిలో ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించి, అవసరమైతే తల్లిదండ్రులకు తెలియజేయాలి. కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## కెఎస్ఎస్ సభ్యులు బాధ్యతతో పని చేయాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్ మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామంలో కుటుంబ సాధికారిక సభ్యుల కెయస్‌యస్ సభ్యులతో గ్రామ పార్టీ అధ్యక్షులుకాసు వెంకట రమణారెడ్డి అధ్యక్షతన మీటింగ్ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని కెఎస్ఎస్ సభ్యులకు శిక్షణ వారి విధి విధానాలు గురించి తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో మిట్టపాలెం గ్రామ తెలుగుదేశం నాయకులు చావలి చిన్న వెంకటేశ్వర్లు, శ్యామల, పాల వెంకటేశ్వర్లు, గుడిపాటి గురు కృష్ణ, మాసపోగు ఎర్రయ్య, శ్యామల చెంచయ్య, శ్యామల శ్రీనివాసులు, రామనబోయిన సుభాష్ చంద్ర బోస్, శ్రీనివాసులు, కాసు రాజేశ్వరి, శ్యామల జయమ్మ, మాసిపోగు కేజియ రాణి, గుడిపాటి గురుస్వామి, గుడిపాటి నాగలక్ష్మి, మద్దూరి బాలాజీ, మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## అనుమతి లేకుండా దీపావళి మందులు అమ్మితే చర్యలు: డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్

కనిగిరి, మేజర్‌న్యూస్: దీపావళి పండుగ సంధర్భంగా ఎవరైనా లైసెన్సు లేకుండా క్రాకర్స్, మందు గుండు సామాగ్రి నిల్వ ఉంచినా, విక్రయించినా అట్టి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్, సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టి.శ్రీరామ్‌లు పోలీసు సిబ్బందితో పర్మినెంట్ లైసెన్సు కలిగిన విజయలక్ష్మి క్రాకర్స్ దుకాణంలో నిల్వలు పరిశీలించి ఏదైనా విపత్తు జరిగితే వెంటనే స్పందిం చేలా మాక్ డ్రిల్ నిర్వహించి మంటలను అదుపు చేయడానికి ఉపయోగించే సాధనాలను పరిశీలించారు. అలాగే పట్టణంలోని పలు ఫ్యాన్సీ దుకాణాలు పరిశీలించి దీపావళికి అనుమతి లేకుండా మందులు అమ్మరాదని సూచించారు.



## సేవా సంస్థలకు రిక్రియేషన్ క్లబ్ ఆపన్న హస్తం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు రిక్రియేషన్ క్లబ్ ద్వారా రెండు స్వచ్ఛంద సంస్థలకు విరాళం ఇచ్చి ఆపన్న హస్తం అందించారు. రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి పాలుగుళ్ల త్రిమూర్తి రెడ్డి, పి.ఆర్.కాలనీ లోని సంజీవిని అనాధ వృధాశ్రమానికి రూ.3వేలు నగదును నిర్వాహకులు రాజశేఖర్‌కు, రాచర్ల రోడ్‌లోని స్ఫూర్తి వికలాంగుల పాఠశాలకు రూ.2వేలు నగదును నిర్వాహకులు గోపాల్ రెడ్డికి అందజేశారు. సంజీవిని అనాధాశ్రయానికి గత 14 నెలలుగా నెలకు రూ.3వేలు చొప్పున నగదు అందజేసినట్టు త్రిమూర్తి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బండారు జనార్దన్ రెడ్డి, అంగం శ్రీనివాసులు, విట్టర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే - అధికారులు పట్టించుకోండయ్యా



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బురద మయమైన పిట్టలవాని పాలెం బస్సు షెల్టర్ గతంలో ఎన్నోసార్లు పత్రికలో ప్రచురించిన అధికారులు మాత్రం నామమాత్రంగా పూడికలు నిర్వహిస్తున్నారు. కానీ ఎప్పుడు వర్షం పడ్డ వర్షాకుంటలుగా బస్సు షెల్టర్ ఉంటుంది. నామమాత్రముగా పూడికల నిర్వహించి సొమ్ము చూసుకునే వారు. ఎంతో ఇబ్బందికరంగా ఉన్నా అధికారులకు మాత్రం పట్టి పట్టినట్లుగా వ్యవహారి స్తున్నారని ప్రయాణికులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు మరమ్మ త్తులు శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతున్నారు.



## రీసర్వేపై అవగాహన గ్రామసభ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజు పాలెం పంచాయతీ నలజనంపాడు గ్రామరెవెన్యూ పరిధిలోని ఇటీవల నిర్వహించిన భూముల రీసర్వేపై రైతులకు అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పి.శివగంగిరెడ్డి భూముల రీసర్వే వివరాలను రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిటి మాట్లాడుతూ నలజనం పాడు రెవెన్యూ పరిధిలో రీసర్వేలో ఏవైనా అభ్యంతరాలు తేడాలు ఉన్న యెడల రైతులు దరఖాస్తు చేసుకోవాలని రైతులు భూములకు సంబంధించి ఆధారాలు దరఖాస్తుతో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి పి.శివగంగిరెడ్డి, వీఆర్వోలు మాలకొండయ్య, షరీఫ్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా తగు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో డి.సురేష్ బాబు గుడిపాడు పంచాయతీ కార్యదర్శి జ్యోతి, సచివాలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గుడిపాడు గ్రామంలో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, సైడ్ కాలవలను గురువారం ఎంపీడీవో సురేష్ బాబు పరిశీలించి వారికి తగు సూచనలు ఇచ్చారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నందువల్ల మండలంలో ప్రతి గ్రామపంచా యతీలో పరిశుభ్రతను పాటించేందుకు గైకొనా లన్నారు. ముమ్మరంగా పారిశుద్ధ్య



కార్యక్రమా లను చేపట్టాలన్నారు. అదేవిధంగా తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ప్రజలకు అన్ని విధాల అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో సురేష్ బాబు ఈ సందర్భంగా ఆదేశించారు.



## బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి: ఎస్ఐ వెంకటేశ్వరనాయక్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని అనుమతులు లేకుండా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో పలుదుకాణాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా అమ్మినా నిల్వఉంచినా చట్టరీత్యా నేరమని కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా దీపావళి పండుగను పురస్కరించుకుని బాణసంచా విక్రయాలు అనుమతి తీసుకుని నివాస ప్రాంతాలకు దూరంగా ప్రమాదాలు జరగకుండా తగిన ప్రదేశాలు ఏర్పాటు చేసుకోవాలని మండలంలో ఎవరైనా బాణసంచా విక్రయాలు నిల్వఉన్న విక్రయించినా సమాచారం ఇవ్వాలని యస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ వెంకటేశ్వర నాయక్, ఎయస్ఐ నరసింహారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## దోర్నాల, చిన్న గుడిపాడులో పౌష్టికాహార వారోత్సవాలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాల జనరల్ సెంటర్.194/405 సెంటర్ నందు మరియుచిన్న గుడిపాడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీబాయి, సూపర్వైజర్ అంజమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీబాయి మాట్లాడుతూ పౌష్టికాహారంలో ఉండే ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీరానికి ఎంతగానో అవసరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శిశువు ఆరోగ్యంగా పెరగడమే కాకుండా తల్లి ఆరోగ్యంపై కూడా ప్రభావం ఉంటుందని ఆమె వివరించారు. అలాగే పిల్లలలో రక్తహీనత, వృద్ధిలో లోపాలు రాకుండా అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని



సమయానికి వినియోగించుకోవాలని గర్భిని స్త్రీలకు. బాలింతలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ డిబిబి హెల్పర్ సిహెచ్ సుజాత, చిన్న గుడిపాడు సూపర్వైజర్ పి.లక్ష్మీదేవి, వర్కర్స్ వెంకటలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు పాల్గొని పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అంగన్వాడి, కార్యకర్తలు, గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండలంలోని డిజిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మండలస్థాయి అండర్ 14, 17 క్రీడాపోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను అండర్ 14, 17 బాలుర బాలికల విభాగంలో నిర్వహిస్తున్నట్లు గురువారం మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాదరావు, ప్రధానోపాధ్యాయులు ఓ.వెంక టే టశ్వర్లు, పి.యం.రసూల్, కె.వెంకటేశ్వర్లు, యస్.యం.షరీఫ్ స్థానిక ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- చైర్మన్ మించాల సాంబశివరావు
- శానిటేషన్ పనులపై అధికారులతో సమీక్ష సమావేశం



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుదల డ్రైనేజీ వరదలపై ప్రత్యేక దృష్టి వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో సచివాలయ,మున్సిపల్ శానిటేరి సిబ్బందితో పట్టణ పరిశుభ్రత అంశంపై విస్తృత స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలోని 1వ వార్డ్ నుండి 33వ వార్డ్ వరకు జరుగుతున్న శానిటేషన్ పనుల పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చెత్త సేకరణ, డ్రైనేజ్ శుభ్రత, మురుగు నీటి పారుదల, వీధుల శుభ్రత వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. సమావే శంలో మున్సిపల్ డిఈఈ రఘురామ్, మేనేజర్ శ్రీనివాసన్, జూనియర్ అసిస్టెంట్ అజయ్ తదిత రులు పాల్గొని సూచనలు అందించారు. పట్టణ పరిశుభ్రతలో మరింత మెరుగులు దిద్దాలని చైర్మన్ సూచించగా, వార్డ్ వారీగా శానిటేషన్ పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ రఘురాం, ఎన్విరాన్మెంట్ ఏఈ గీత, శానిటే షన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, సచివాలయాల శాని టరీ సెక్రటరీలు, మేస్త్రీలు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు మానసిక, శారీరకపై అవగాహన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రపంచ ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని సంత నూతలపాడు హైస్కూల్లో గురువారం మానసిక, ఆరోగ్యం పట్ల శారీరక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పి. గ్రేస్ పుష్యరాగం విద్యార్థులకు ఆరోగ్యమైన దినచర్య ప్రశాంతమైన జీవనశైలి, బ్రేక్ ది స్టిగ్మా మైండ్ మేటర్స్ తదితర అంశాలపై విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అనంతరం రోల్ ప్లే స్కిట్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## దుకాణాల్లో మున్సిపల్ అధికారులు తనిఖీలు

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు షాపులలో పురపాలక సంఘం అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని రైలు పేట షాపులలో గురువారం పురపాలక సంఘ కమిషనర్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులలో వస్తువులు వేసి ఇచ్చిన అమ్మిన పెనాల్టీ విధించ పడుతుందని షాపుల యజమానులకు మున్సిపల్ శాఖ అధికారులు సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ నిషేధించబడిందని దుకాణదారులు సహకరించాలని వారు కోరారు.

## విద్యా సదస్సును జయప్రదం చేయండి

పామూరు, మేజర్‌న్యూస్: ఏపీటిఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 11న నాగులుప్పలపాడులో జరుగు విద్యా సదస్సును జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా మస్తాన్, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, జిల్లా కౌన్సిలర్ మచ్చ ప్రసాద్ పిలుపునిచ్చారు. మండల ఉపాధ్యా యులు తప్పనిసరిగా హాజరై సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు. నాగులుప్పలపాడు గ్రామంలో ఈ నెల 11న జరిగే సదస్సులో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సమస్యలు పాలకుల విధానాలు అంశంపై సద స్సు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, ఏపీటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారన్నారు. ఉపాధ్యా యులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## బాపట్లలో ఘనంగా కాన్షిరాం 19వ వర్ధంతి సభ



బాపట్ల, మేజర్‌న్యూస్: బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి సభ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నల్లమోతు శామ్యూల్ జాన్సన్ అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మలూరి వెంకయ్య బాపట్ల జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎందరో మహనీయుల ప్రేరణతో బహుజన ఉద్యమాన్ని రాజకీయ శక్తిగా మార్చిన వ్యక్తి మాన్యవర్ సాహెబ్ కాన్షిరాం అని కొనియాడారు. ఉదయ రాజారావు మాట్లాడుతూ బహుజనుల రాజకీయ రాజ్యాధికారాన్ని సాధించటం కాన్షీరామ్ లక్ష్మణ్ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గడ్డం ఏలియా, పాలపర్తి సంతమ్మ, వేపూరి జోసఫ్, చీరాల నియోజకవర్గ ఇన్చార్జి చిట్టుమల సంగీతరావు, పర్చూరు నియోజకవర్గ అధ్యక్షులు దారా బాబురావు, అద్దంకి గోపి, సాంబశివ రావు, శివప్రసాద్, కోప్పూరి రాజారావు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు తగరపు రవి, మండల అధ్యక్షులు మల్లవరపు గాంధీ, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజెన్ బాబు, సిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు తూమాటి బాబురావు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఇద్దరిపై కేసు నమోదు: డిఎస్పీ ఈశ్వర్ యస్వంత్




కనిగిరి, మేజర్‌న్యూస్: అనుమతి లేకుండా దీపావళి మందులు నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపినట్లు కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపారు ..ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ షేక్ కాజావలి, పామూరు సిఐ భీమ నాయక్, కనిగిరి ఎస్సై టీ.శ్రీరామ్ వారి సిబ్బందితో కలిసి కనిగిరి సబ్ డివిజన్ పరిధిలోని 9 పోలీస్ స్టేషన్‌ల సీఐ, ఎస్ఐలు వారి పరిధిలోని పలు దుకాణాలను గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేసినట్లు తెలిపారు. లైసెన్స్ లేకుండా బాణసంచాలు నిల్వ ఉంచి విక్రయిస్తున్న పామూరులోని ఇద్దరు షాపు యజమానుల కేసులు నమోదు చేసి జైలుకు పంపినట్లు చెప్పారు. ఇకపై ఎవరైనా షాపు యజమానులు లైసెన్స్ లేకుండా బాణసంచాను నిలువ ఉంచిన విక్రయించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఎంపీకి వినతి పత్రం అందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్తులు



చీరాల, మేజర్‌న్యూస్: ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏపీ శాక్స్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ యూనియన్ ప్రతినిధులు గురువారం ఏరియా వైద్యశాలకు వచ్చిన ఆయనను ప్రత్యేకంగా కలిశారు. యూనియన్ ప్రతినిధులు ఎంపీకి తమ ప్రధాన సమస్యలను వివరించారు. ముఖ్యంగా వేతన పెంపులో వివక్ష, హెచ్ఆర్ పాలసీ లేకపోవడం, చట్టబద్ధ హక్కులు వంటి పీఎఫ్, ఈఎస్ఐలను అమలు చేయకపోవడం, రిస్క్ అలవెన్స్, ఫ్యామిలీ కంపెన్సేషన్, గ్రాట్యూటీ లాంటి హక్కులను నిరాకరించడం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం వంటి అంశాలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. వారితో మాట్లాడిన ఎంపీ కృష్ణ ప్రసాద్ తెన్నేట ఏపీ శాక్స్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను భారత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను. వీరి న్యాయమైన డిమాండ్లకు తగిన న్యాయం జరగడానికి ప్రయత్నిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ. రుక్మిణి, డీఎస్ఆర్సీ కౌన్సిలర్ యేసురాజు, డేటా మేనేజర్ యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ మణికంఠ, ఏఆర్టీ సెంటర్ కౌన్సిలర్ కరుణామయుడు, ఫార్మసిస్ట్ ఉష, కౌన్సిలర్ షారోన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ నేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆత్మీయ నేత మనసున్న మా రాజు అందరి మేలు కోరేవాడు అభివృద్ధి ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేసేవాడు అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనుకునే సహృదయుడు ప్రజాసేవకుడు మాఆత్మీయ నాయకుడు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు. బుధవారం ఆయన తిరుపతి పద్మావతి అతిధి గృహంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కలిసి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు తమ పార్టీ తరపున కూడా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అందుకు భగవంతుడు ఆయనకు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.



## క్యాన్సర్ పేషెంట్‌కు రూ.25వేలు ఆర్థిక సాయం

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని తాటిచెర్ల గ్రామానికి చెందిన క్యాన్సర్ పేషంట్ బొమ్మని ధనమ్మకు స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా 25 వేల రూపాయలను గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా బోనేని వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయాన్ని చేశారు. తాటిచెర్ల గ్రామానికి చెందిన బొమ్మని రమణ పది రోజుల క్రితం రహదారి ప్రమాదంలో మృతి చెందాడు. బొమ్మని రమణ భార్య బొమ్మని ధనమ్మ క్యాన్సర్ వ్యాధితో పోరాడుతుంది. ఈ విషయం తెలుసుకున్న కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం తాటిచెర్ల మోటులో తన సొంత నిధులతో రూ.25వేలు నగదును ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ధనమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బోనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధనమ్మ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ధనమ్మ కుటుంబ సభ్యులు బోనేని వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.




## రైతులకు సూపర్ జీఎస్టీ - ప్రభుత్వం సూపర్ గిఫ్ట్

పామూరు, మేజర్‌న్యూస్: రైతులకు సూపర్ జీఎస్టీ ద్వారా అన్ని సదుపాయాలు అందిస్తున్నదని ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉందని కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు గ్రామ ప్రజలకు సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను వివరించే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గట్ల కొండారెడ్డి, టిడిపి నాయకులు వి.కావేరి రసూల్, మన్య నరసింహులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను కేటాయించాలి: ఏపీటీఎఫ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వెనుకబడిన సిఎస్ పురం మండలానికి ఉపాధ్యాయులను కేటాయించి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) మండలశాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి జె.యస్.ఆనంద్ బాబు జిల్లాకార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయ పోస్టులు 37ఖాళీలు ఉండగా డియస్సీలో కేవలం 3పోస్టులు ఉన్నట్లు చూపించారని అదేవిధంగా హిందీ పోస్టులు 4ఖాళీలు ఉండగా ఒక్కపోస్టు కూడా చూపలేదని 7వ్యాయమ పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం ఒక్కపోస్టును చూపించారని అన్నారు. విద్యార్థులకు అవసరమైన బోధన అందించలేమని మంచిఫలితాలు సాధించాలంటే ఉన్నతాధికారులు మండలానికి డియస్సీలో ప్రాధాన్యత ఇచ్చి ఉపాధ్యాయులను కేటాయించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు.

## స్టేషన్ రికార్డులు పక్కాగా ఉండాలి

### కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి : జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నూతన చట్టాల ప్రకారం తప్పనిసరిగా నిర్వహించాల్సిన స్టేషన్ రికార్డులు పక్కాగా ఉండాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని గాలక్సీ కాంప్లెక్స్‌లో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలు, అన్ని స్టేషన్ల రైటర్లు, అసిస్టెంట్ రైటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించే లక్ష్యంతో రూపొందించిన కొత్త చట్టాలపై ప్రతి పోలీసు అధికారికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. నూతన చట్టాలకు అనుగుణంగా రూపొందించిన రిజిస్టర్లను తప్పనిసరిగా, నిక్కచ్చిగా నిర్వహించాలని ఆదేశించారు. నూతన చట్టాల ప్రధాన లక్ష్యం డిజిటలైజేషన్, వేగవంతమైన న్యాయం సాధన అని జిల్లా ఎస్పీ తెలిపారు. దీనిలో భాగంగా జీరో ఎఫ్ఐఆర్, ఈ-ఎఫ్ఐఆర్ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో రికార్డుల నిర్వహణ కీలకమని పేర్కొన్నారు. నేరాల దర్యాప్తు వేగవంతం చేయడంలో భాగంగా, ముఖ్యంగా మహిళలు, పిల్లలపై జరిగే నేరాల దర్యాప్తును రెండు నెలల్లో పూర్తి చేయడానికి సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలని సూచించారు. కొత్త చట్టాల అమలుతో పోలీసుల జవాబుదారీతనం, పారదర్శకత మరింతగా పెరుగుతాయని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసులు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంగోలులో స్పా సెంటర్లపై పోలీసులు దాడులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పా సెంటర్ల పేరుతో చట్టవిరుద్ధమైన, అసాంఘిక అనైతిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి గురువారం ఒంగోలు టౌన్ లోని 9 స్పా సెంటర్లపై సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది 9 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో స్పా సెంటర్ల నిర్వహణకు సంబంధించిన లైసెన్సులు, అనుమతులు, ఉద్యోగుల వివరాలను పూర్తిగా పరిశీలించారు. స్పా సెంటర్లలోని సీసీ కెమెరాల పనితీరు, అంతర్గత నిర్మాణ శైలి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. స్పా, మసాజ్ సెంటర్ల పేరుతో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు, అసాంఘిక, అనైతిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడానికి ప్రకాశం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు. ఎక్కడైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీలో ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు,ఒంగోలు సబ్ డివిజన్ ఎస్సైలు నాగమలేశ్వరావు, సుధాకర్, పున్నారావు, అజయ్ బాబు, వెంకట్ సైదులు, నాగేంద్ర కుమార్, ఫణిభూషణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ముగిసిన కౌన్సెలింగ్



కనిగిరి, మేజర్‌న్యూస్: మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు గురువారం రాత్రి కనిగిరి ఆల్ఫా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎ కిరణ్ కుమార్ కౌన్సెలింగ్ నిర్వహించి స్థానాలు కేటాయించారు. జిల్లాలో 124 మంది సెకండరీ గ్రేడ్ తెలుగు,ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులకు ఎంపిక అయ్యారు.వారికి ఈ నెల 3 వ తేదీ నుంచి రెసిడెన్షియల్ తరహాలో శిక్షణ నిర్వహిస్తున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు వారందరికీ గురువారం రాత్రి శిక్షణ కేంద్రంలో కౌన్సిలింగ్ నిర్వహించి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. సోమవారం వారికి కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరాల్సి ఉంటుంది. కౌన్సెలింగ్ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు యువి నారాయణ రెడ్డి, జి సంజీవి ,రాజాల కొండారెడ్డి పాల్గొన్నారు.



## వెంకటరమణ హాస్పిటల్స్‌లో జీఎస్టీపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలు వాడే మందుల దగ్గర నుండి జీఎస్టీ భారం తగ్గిన నేపథ్యంలో ఒంగోలులోని శ్రీ వెంకట రమణ హాస్పిటల్స్ – ఎన్టీఆర్ వైద్య సేవ సంయుక్తంగా వైద్యం, ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీవెంకట రమణ హాస్పిటల్స్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ అన్ని వస్తువులతో పాటు వైద్య రంగంలో కూడా వెసులుబాటు కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 21 నుండి ఈనెల 19వ తేదీ వరకు జిఎస్టి తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా శ్రీవెంకట రమణ హాస్పిటల్స్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య రంగంలో జీఎస్టీ ద్వారా వచ్చిన తగ్గుదలను ప్రజలు గమనించి మినహాయింపులు పొందాలని కోరారు. శ్రీ వెంకట రమణ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రతి దానిలో జీఎస్టీ తగ్గిందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకట రమణ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ కామేపల్లి చంద్రశేఖర్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు సుబ్రమణ్యేశ్వరి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ పతకమూరి హేమంత్ కుమార్, హాస్పిటల్ లోని వైద్య బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మలబార్‌లో 'మైన్' డైమండ్ షో ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ ఒంగోలు షోరూంలో 'మైన్ డైమండ్స్' షోని ప్రారంభించింది. షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈడైమండ్ షోని ముఖ్యఅతిథులుగా గారిచే వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్, డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్, డైమండ్స్ ఒంగోలు షోరూంలో 09 అక్టోబర్ నుండి 13 అక్టోబర్, 2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది. ఈ 'డైమండ్స్ షో' సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి. అన్ని బంగారు, అన్కట్ మరియు రత్నాభరణాల తరుగు చార్జీలపై 30 శాతం వరకు తగ్గింపు పొందండి. వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30 శాతం వరకు తగ్గింపు పొందండి. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందని నిర్వాహకులు తెలియజేశారు.

## కార్యకర్తకు శుభాకాంక్షలు తెలిపిన అశోక్ కుమార్



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని పాతమాగులూరు గ్రామానికి చెందిన సంతమాగులూరు మండలం వైఎస్ఆర్సిపి ఐటీ విభాగం అధ్యక్షులు బండి అంజిరెడ్డి వివాహం ఇటీవల జరుగగా గురువారం అద్దంకి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అంజిరెడ్డి దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు మండలంలో పార్టీ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్‌ఉట్ల నాగేశ్వరరావు జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు బండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన అంతరిక్ష వారోత్సవాలు

### రెండో రోజు స్పేస్ ఎగ్జిబిషన్‌కి విశేష స్పందన

### వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ :సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం, ఇస్రో, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అంతరిక్ష వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఒంగోలులోని క్విస్ కళాశాల ప్రాంగణంలో ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్



చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి దేవి తెలియజేశారు. ముగింపు కార్యక్రమానికి షార్ చీఫ్ జనరల్ మేనేజర్ పి.వెంకట రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్రోలో చేసిన వివిధ ప్రయోగాల గురించి వివరించారు. రాబోయే కాలంలో మరిన్ని ప్రయోగాలు చేస్తున్నట్లు చెప్పారు. గగన్ యాన్ తదితర అంశాల గురించి చెప్పారు. ఒంగోలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంతోమంది విద్యార్థులు తరలివచ్చారని, క్విస్ విద్యాసంస్థల వారు అద్భుతమైన ఏర్పాట్లు చేసి ప్రతి ఒక్కరికి సైన్స్ పై అవగాహన కలిగే విధంగా చేశారని అన్నారు. ఈ సందర్భంగా క్విస్ విద్యాసంస్థల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు క్విస్‌ని ఎంచుకున్నందుకు ఇస్రో వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

### 3000 మంది విద్యార్థులు సందర్శన

వివిధ స్కూళ్లు, కాలేజీలకు చెందిన విద్యార్థులు దాదాపు 3000 మంది విద్యార్థులు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన స్పేస్ ఎగ్జిబిషన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పోని తిలకించేందుకు వచ్చారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఎక్స్‌పో, పెయింటింగ్ పోటీలు, క్విజ్, పోస్టర్ ప్రజంటేషన్ తదితర పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్విస్ కళాశాల డీఓఎస్ ఆర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కెవిజే భార్గవ్ ముగింపు ఉపన్యాసం అనంతరం జనగణమనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల డీఓఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బివి. సుబ్బారావు, వరల్డ్ స్పేస్ వీక్ – 2025 ఒంగోల్ సబ్ కమిటీ చైర్మన్ లీలా నాగ శ్రీనివాసరావు, మెంబర్ సెక్రటరీ ఆదిత్య, ఇస్రో అధికారులు రామాంజనేయులు, అప్పారావు, శివ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాల బాలికల జిల్లాస్థాయి వాలీబాల్ జట్టు ఎంపిక

చీరాల, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో చీరాలలో శుక్రవారం అండర్ 19 బాల బాలికల వాలీబాల్ జిల్లా జట్టు ఎంపిక జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ గార్లపాటి పుష్పరాజు, ఎస్.జి.ఎఫ్.జిల్లా కార్యదర్శి ఎం.చింపిరెడ్డి గురువారం సంయుక్త ంగా తెలిపారు. ఈ క్రీడాపోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఎస్.ఎస్.సి ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు ఆధార్ కార్డుతో హాజరుకావాలని అన్నారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనేవారు 1/1/ 2007 తర్వాత జన్మించిన వారై ఉండాలని, ఇంటర్మీడియట్ సెకండియర్ లోపు చదువుతున్న వారై ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9849505567 ఫిజికల్ డైరెక్టర్ డి.సి.విద్యాసాగర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## నేడు చీమకుర్తిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 10న శుక్రవారము చీమకుర్తి పట్టణము నందు జరుగు చున్న ఆర్. డి. ఎస్. ఎస్.మరియు లైన్ మరమత్తులు దృష్ట్యా చీమకుర్తి పట్టణంలో యున్న గృహ, గృహేతర మరియు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయము 11.00 నుండి మధ్యాహ్నం 2.00గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున వినియోగదారులు సహకరించవలెని విద్యుత్ శాఖ,చీమకుర్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య www.suryaa.com


# పర్యటనల పేరుతో జగన్ అల్లర్లు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే తప్పేమిటని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రశ్నించారు. ప్రభుత్వం వద్ద నిధులు లేనప్పుడు ఈ విధానం ద్వారా పేద విద్యార్థులకు మేలు చేయాలన్న సంకల్పంతో మన కూటమి ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి స్వాగతించకుండా జగన్ అండ్ సైకో బ్యాచ్ అడ్డుకునే కుట్రలలో భాగంగా జగన్ నర్సీపట్నం పర్యటన అని ఆమె విమర్శించారు.మెడికల్ కాలేజీలపై జగన్ అండ్ సైకో బ్యాచ్ దుష్ప్రచారం తో ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తున్నారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీఅన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం మెడికల్ కాలేజ లను ఒక్కటైనా నిర్మించిందా ఉన్న మెడికల్ కాలేజీలను పూర్తి చేసిందా పిపిపి విధానంపై ఎందుకు రాజకీయ రాద్ధాం తం మెడికల్ కాలేజ్ లను అభివృద్ధి చేసి విద్యార్థుల కోసం మెడికల్ సీట్లను పెంచాలన్న ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సంకల్పానికి జగన్ సైకో బ్యాచ్ అడ్డుపడుతుందని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు.పిపిపి విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు ప్రైవేటు కోటాలో మరో నూట పది సీట్లు ఇలా ఏడాదికి 220 సీట్లు ఒక్కొక్క కాలేజీలో పెరుగుతాయి ఎందుకు ఆ ప్రయత్నాలను ముందుకు వెళ్ళనీయకుండా జగన్ బ్యాచ్ దుష్ప్రచారం చేస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో చంద్రబాబు, ఎన్టీఆర్ పాలనలో మొత్తం 28 మెడికల్ కాలేజీలు స్థాపించిన ఘనత మన తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని ఆమె వివరించారు. మెడికల్ కాలేజీలు అంటే భవనాలు కాదని అన్ని రంగులతో సాంకేతికత ఉండే విధంగా టెక్నికల్ పరికరాలతో సంపూర్ణంగా సిబ్బందితో వైద్యులతో ప్రజల వైద్య సేవలకు విద్యార్థుల చదువులకు దేవాలయాలు గా ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నదే చంద్రబాబు సంకల్పమని ఆ సంకల్పాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు మనం ప్రతి ఒక్కరం సహకరించాలని జగన్ దుష్ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మవద్దని డాక్టర్ లక్ష్మీ హేతువు పలికారు. ఇప్పటికైనా మెడికల్ కాలేజీల పై రాజకీయ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు.



## తాగునీటి సమస్య తీర్చిన ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం లోనికటకానిపల్లి గ్రామంలోని ఎస్సీ పాలెంలో ఏర్పాటు చేసిన కొత్త త్రాగు నీటి బోరుని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. సంవత్సరాలుగా ఉన్న త్రాగునీటి సమస్యను ఎరిక్షన్ బాబుదృష్టికి తెలుగుదేశం నాయకులు తీసుకువెళ్లారు. వెంటనే గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని బోరు వేయించారు. దీంతో తాగునీటి సమస్య తీర్చినందుకు గ్రామ ప్రజలు ఎరిక్షన్ బాబుకి ధన్యవాదములు తెలిపారు. ముందుగా



తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు. ఎస్సై మాబు, బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, కూటమి నాయకులు జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, చంటి, తాతి రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురికి తీవ్ర గాయాలు




దర్శి, మేజర్‌న్యూస్: ద్వి చక్ర వాహనానికి కుక్క అడ్డం రావడంతో ఇరువురికి గాయాలు అయిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గం గదే విపల్లి చెందిన పి. మల్లికార్జున రావు., పద్మజ ఇరువురు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా కుక్క అడ్డు రావడంతో ఈ రువురు కింద పడ్డారు దీని తో ఇరువురికి తీవ్ర గాయాలు కాగా సాయి నగర్ చెందిన ప్రజలు 108కు సమాచారం ఇవ్వగా వారిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులు ఇరువురికి 108 సిబ్బంది ఈఎంటి ప్రసాద్ పైలెట్ నరేష్ బాబు ప్రథమ ప్రథమ చికిత్స చేశారు. వారిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

## విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఒత్తిడలను అధిగమించి నైపుణ్యం ఎలా పెంపొందించుకోవాలో జిల్లా బాలిక సంరక్షణ అధికారి హేమలత వివరించారు. దర్శి, ముండ్లమూరులోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని జిసిడిఓ కే.హేమలత, రాష్ట్ర సమగ్ర శిక్ష కెరీర్ మెంటల్,హెల్త్ కోఆర్డినేటర్ కె.పి వెంకట సుబ్బయ్య గురువారం సందర్శించారు ఈ సందర్భంగా జిసిడివో హేమలత మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలి వివిధ అపోహల నుండి ఎలా బయటపడాలి, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులు సమాజంలోని సామరస్య సంబంధాలు ఎలా పెంపొందించుకోవాలి, విద్యార్థుల్లో దాగివున్న వివిధ సామర్థ్యాలను ఎలా పెంపొందించుకోవాలి, విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా అనుసరించవలసిన విధానాలను ప్రయోగాత్మకంగా వివిధ చర్చల ద్వారా వివరించారు. బాలికలకు ఏవైనా సమస్యలు ఉంటే 14 416 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు అరుణ, ఆవుల సునీత వై పద్మజ కేరత్నమాలిని దేవి,జి రాధిక, పి. సుహాసిని, పి మాలతి పాల్గొన్నారు.



## బాపట్లలో టిడిపి నేతలు నిరసన

బాపట్ల, మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహం దాడిపై బాపట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నేతలు నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహం దగ్ధం చేసిన వారిని ఏమాత్రం ఉపేక్షించకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, పార్లమెంట్ ఇంచార్జ్ పల్లం సరోజినీ, నాటక రంగ డైరెక్టర్ మందపాటి ఆంధ్రయ్య, టిడిపి సీనియర్ నాయకురాలు గిరిజారాణి, టిడిపి నాయకులు దగ్గుమళ్ళీ చిన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి పోరాటాలే మార్గం



దర్శి, మేజర్‌న్యూస్: ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం 12వ వేతన సంఘం నియమించాలని మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు అన్నారు. సిఐటియు, యు.టి.ఎఫ్ , జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం తాండవ రంగారావు అధ్యక్షతన దరిశి పి.జి.ఎన్ కళ్యాణమండపంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా మన ప్రజల సమస్యలు పరిష్కరం కావడం లేదని , గత వైసిపి,ఇప్పటి కూటమి ప్రభుత్వం అంగన్ వాడీలు 42 రోజులు సమ్మె చేసినప్పుడు వేతనాలు పెంచుతామని ఇచ్చిన వాగ్దానం నేటికి అమలుకాలేదని, కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని 6 డి.ఎ లు ఇవ్వవలసి ఉండగా ప్రకటించడం లేదని అందుకోసం పోరాటాలు తప్ప మరేమార్గం లేదని, ముందుగా ప్రపంచ విప్లవకారుడు చే గువేరా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యుటిఎఫ్, జె.వి.వి నాయకులు మీనిగ శ్రీనివాసరావు, రాజశేకర్, ఆశా, అంగన్ వాడీ నాయకులు షేక్ ఫాతిమా, తిరపతమ్మ , కె.వి పిచ్చయ్య , జి.శ్రీనివాసరెడ్డి , నియోజక వర్గ నాయకులు బి.హనుమంతరావు, ఉప్పు నారాయణ , ఆదినారాయణ,జాన్ సామ్యేల్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## సిసిలకు, వివోఏలకు సమీక్షా సమావేశం




కొండేపి, మేజర్‌న్యూస్: స్వయం సహాయక సంఘాల సభ్యులు, డిఆర్‌డిఏ శాఖ ద్వారా తీసుకున్న రుణాలను మొబైల్ యాప్ ద్వారా మాత్రమే చేయాలని స్త్రీ నిధి డిజియం అల్లు ఉమా మహేశ్వరరావు అన్నారు. గురువారం కొండేపిలోని డిఆర్‌డిఏ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి.గోపీనాథ్ అధ్యక్షతన మండలంలోని సిసిలకు, వివోఏలకు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన స్త్రీ నిధి డిజియం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కొండపి మండలం స్త్రీ నిధి విభాగంలో జిల్లాలో మంచి ప్రోగ్రెస్‌లో ఉన్నదని, ఇదే పని తీరు కొనసాగించాలని ఎపియంలకు, సిసిలకు సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం 6 కోట్లు రుణాలు విడుదల లక్ష్యం కాగా కొండేపి మండలం మంచి ప్రోగ్రెస్‌లో ఉన్నందున 15 కోట్ల వరకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలు విడుదల చేసే క్రమంలో విధివిధానాలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో స్త్రీ నిధి మేనేజర్ ఎం.శ్రీనివాసులు, సీసీలు డి.మల్లికార్జున, వి.కృష్ణారెడ్డి, సిహెచ్ గోవిందమ్మ, కె.రామానుజులు, కే.రమణమ్మ జి.కోటేశ్వరమ్మ, మండలంలోని 36 మంది వివోఏలు పాల్గొన్నారు.

## రతన్ టాటా చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకం

**- గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: దూర దృష్టి గల విజనరి రతన్ టాటా అని,పరిశ్రమల దిగ్గజం స్వర్గీయ రతన్ టాటా చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకం అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. రతన్ టాటా వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ,పరిశ్రమల దిగ్గజం, కరుణామయ మానవతావాది, ఆయన ఒక దార్శనికుడని ఆయన వారసత్వం భవిష్యత్ తరాలకు శాశ్వతంగా స్ఫూర్తినిస్తుందని, మార్గనిర్దేశం చేస్తుందని డాక్టర్ లక్ష్మీ అన్నారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని డాక్టర్ లక్ష్మీ కోరారు.

## గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి



దర్శి, మేజర్ న్యూస్: క్రీడాకారులు గెలుపోటములను క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని చందలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం గంధం గురు ప్రసాద్ కోరారు. జిల్లా పరిషత్ 69వ ఎస్.జి.ఎఫ్ అండర్ 19 బాలబాలికలతో బాల్ క్రీడల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందలూరు నందు ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయిలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోని వివిధ పాఠశాలలు సింగరాయకొండ, దోర్నాల ,చీరాల , కనిగిరి, పామూరు , పొతకమూరు,దర్శి నుండి దాదాపుగా 70 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగినది. ఈ క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందలూరు ప్రధానోపాధ్యాయులు గంధం గురు ప్రసాద్ ప్రారంభించారు. క్రీడల నిర్వహణను సోము అంజి రెడ్డి పరిశీలించారు. టాస్ వేసి క్రీడలను శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశు వైద్య శాఖలో వసూలు దందా

దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా పశువు వైద్య శాఖలో వసూలు దందా కు తెరలేపారు. ఆడిట్ పేరుతో జిల్లా అధికారులు వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా పశు వైద్య శాఖలో 18 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు, 85 పశువైద్యశాలలు, 64 మంది పశు వైద్యాధికారులు పనిచేస్తున్నారు. అంతేకాకుండా పారా స్టాఫ్ సచివాలయ సిబ్బంది పనిచేస్తున్నారు. ఆడిట్ పేరుతో వీరి వద్దనుండి బలవంతం గా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక్కొక్క అధికారికి ఒక్కో రేటు నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారు. వసూళ్ల బాధ్యత అంతా జిల్లాలో పనిచేస్తున్న ఏడీలకు అప్పగించారు. అప్పగించిందే తడవుగా ఏడీలు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఏడీలు తమ వాట్సప్ గ్రూపులలో సిబ్బందికి డబ్బులు పంపించాలని వాయిస్ మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఈ మెసేజ్ సారాంశం ఏంటంటే ఏవీహెచ్ఎల్ నుండి 20వేలు రూపాయలు,ఏహెచ్ నుండి 400రూపాయలు, సిబ్బంది నుండి 500 రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ నగదు జిల్లా పశు వైద్య శాఖలో పనిచేస్తున్న ఒక అధికారినికి పంపించాలని కోరుతున్నారు. అదేవిధంగా పేరు, ఎక్కడ పనిచేస్తుంది హోదా పంపిన నగదు స్క్రీన్ షాట్ తీసి పంపించాలని,తదితర వివరాలతో మేడంకు వివరాలను వాట్సప్ చేయాలని జిల్లా పనిచేస్తున్న ఏడీలు తమ కింద సిబ్బందికి హుకుం జా రి చేస్తున్నారు. ఇప్పటికే పలువురు అధికారులు, సిబ్బంది తమకు నిర్ణయించిన రేటు ప్రకారం జిల్లా పశు వైద్య శాఖ కార్యాలయంలో పనిచేసే అధికారినికి పంపించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వసూల్ దందా ని ఆపాలని పలువురు కోరుతున్నారు.